www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 327 గురువారం, ఆగస్టు 07, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## బిసి బిల్లును వెంటనే
# ఆమోదించాలి
### మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 06:** బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ మిగతా2లో...



## బిసి రిజర్వేషన్లపై
# మీకెందుకు కక్ష

**తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?**

**42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?**

**మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్**

**ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం**

**బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి**



**/న్యూఢిల్లీ, ఆగస్టు 06:** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ మిగతా2లో...



## బీసీలపై కాంగ్రెది
# దొంగ ప్రేమ

**50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్**

**హైదరాబాద్,ఆగస్ట్6:** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ మిగతా2లో...

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా
# అట్టర్ ఫ్లాప్

**రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**




**హైదరాబాద్,ఆగస్ట్6:** బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మిగతా2లో...

## భారత్‌కు ట్రంప్ బిగ్ షాక్..
### అదనంగా మరో 25 శాతం సుంకాలు విధింపు



**వాషింగ్టన్: ఆగస్టు 06:** భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి బిగ్ షాకిచ్చాడు. భారత్ పై అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించాడు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ.. భారత్ పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మళ్లీ 25 శాతం అదనంగా సుంకాలను విధించడంతో.. భారత్‌పై మొత్తం సుంకాలు 50 శాతానికి పెరిగాయి. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని, ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశాలలో భారత్ ఒకటి అని.. అందుకే భారత్ తో తాము తక్కువ వాణిజ్య వ్యాపారాన్ని చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నాడు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందున రాబోయే 24 గంటల్లో భారత్ పై సుంకాలను భారీగా పెంచుతానని మంగళవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ చేశాడు. అన్నట్టుగానే ఒక రోజు గడవకముందే భారత్ పై మరో 25 శాతం అదనపు సుంకాలను విధించాడు.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన
# ప్రధాని మోదీ



**ఢిల్లీ, ఆగస్టు 06:** దేశ రాజ ధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజె క్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. మిగతా2లో...

## ఉత్తరకాశిలో వరద
# బీభత్సం..

**- 28 మంది కేరళ పర్యాటకులు గల్లంతు**



**ఢిల్లీ, ఆగస్టు 06:** ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం (ఆగస్టు 5) ఉత్తరా ఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టే సింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టుకుపో యాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తు తున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకు పోయారు. ఇండ్లు, హోటళ్లను మిగతా2లో...



## సృష్టి ఫెర్టిలిటీ కేసులో
# 17 మంది అరెస్టు

**/హైదరాబాద్,ఆగస్ట్6:** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమా చారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, మిగతా 2లో...

## యూపిఐ పేమెంట్లకు
# ఛార్జీలు తప్పవా?




**ముంబై, ఆగస్టు 06:** యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్న కు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మిగతా 2లో...




## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత
# రాహుల్ గాంధీకి ఊరట

**/హైదరాబాద్, ఆగస్టు 06:** కేంద్రం హోం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు మిగతా2లో...

## ఓటర్ల లిస్టుపై
# వివరణ ఇవ్వండి

**- ఈసీకి సుప్రీం ఆదేశం**



గురువారం,
ఆగస్టు 07, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## ఉత్తరకాశిలో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఉత్తరకాశీ నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, ITBP, NDRF, SDRF బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

## యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు. ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

### - ఈసీకి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 06:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబి తా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు–న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్% చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి పేజీ తరువాయి)

దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్‌తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు–ఇటు– గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు– మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్రం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలేలు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

**సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్**

**జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా**



**న్యూఢిల్లీ, ఆగస్టు 06:** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేం దుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందిం చారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు– చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎంకు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు– పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోదని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు–, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ’ అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్

## హైదరాబాద్‌లో డికె శివకుమార్

### - మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

**హైదరాబాద్,ఆగస్ట్6:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని–కై–నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు





**అడ్డగుట్ట, ఆగస్టు 06, (పీపుల్స్ న్యూస్)** :తెలంగాణ జాతిపిత, తొలిదశ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు అడ్డగుట్టలో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె పార్టీశ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బ్రతికిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సారూ అని ఆమె అన్నారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు జయశంకర్ అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, దాసరి శ్రీనివాస్,మహ్మద్, ఎల్లయ్య, అమర్,పొన్నాల రాజు, దేవయ్య, నర్సింగ్, శ్రీ రామ్ నాయక్,మహేందర్,అయోధ్య,శంకర్,బాలరాజు, రమా, భాగ్య,విజయ, విజయలక్ష్మి పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

## రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్6:** బీసీలు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు–, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు.

# రాష్ట్రంలోనే తొలిసారి.. అటవీ శాఖ తొలి ఫాస్టాగ్ చెక్ పోస్ట్ లు

**ఆటవీ శాఖ రెంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్.**
**గోవిందరావుపేట.. తాడ్వాయి వ్యవసాయ ఉత్పత్తులు,**
**నాలుగు చక్రాల వాహనలకు మినహాయింపు.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 06(పీపుల్స్ న్యూస్):**ఏటూరు నాగారంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చెక్‌పోస్ట్ వద్ద ఫాస్టాగ్‌ను తొలిసారిగా ఏటూరునాగారం లో ప్రారంభించారని,తదనంతరం పస్రా వైల్డ్ లఫ్ అభయారణ్యంలో నిర్మించారని అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా రెంజ్ అధికారి మాట్లాడుతూ, టెక్నాలజీ పెరగడంతో అటవీ శాఖ అధికారులు మాన్యువల్ వసూళ్లను నిలిపేసి.. ఏకంగా ఫాస్టాగ్ ప్రారంభించారని, టోల్‌గేట్ తరహాలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్‌ను అటవీ శాఖ అధికారులు వినియోగంలోకి తీసుకు వచ్చారు. ఇక్కడ గతంలోనే ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఇసుక లారీలు, ఇతర భారీ వాహనాల నుంచి రుసుము వసూలు చేశారు.తాజా చెక్‌పోస్ట్ ఏర్పాటు నేపథ్యంలో వాహనాలు ఫాస్టాగ్ వద్దకు వెళ్లగానే స్కాన్ చేసి పంపించడం విశేషం.అంబులెన్సులు,ద్విచక్ర ,ఆటోలు వెళ్లడానికి మరో మార్గంలో కూడా అధికారులు ఏర్పాటు చేశారు.వాహన పత్రాలు సమర్పించిన వారికి ఫాస్టాగ్ మినహాయింపు గోవిందరావుపేట మండలం పస్రా ఫారెస్ట్ ఏరియాలో ఏర్పాటుచేసిన ఫాస్టాగ్ చెక్ పోస్ట్ నుండి గోవిందరావుపేట, తాడువాయి మండలాలకు చెందిన వాహనదారులకు మినహాయింపును ఇవ్వనున్నట్లు ఫారెస్ట్ రేంజర్ అధికారి రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను ఈ రెండు మండలాలకు చెందిన వాహనదారులు వారి యొక్క ఫోర్ వీల్( నాలుగు చక్రాల) వాహనాల యొక్క పత్రాలను అటవీశాఖ కార్యాలయంలో సమర్పించాలని వారు సూచించారు. పత్రాలు సమర్పించిన వారి వాహనాలకు ఫాస్టాగ్ నుంచి మినహాయింపు పొందవచ్చని వారు తెలిపారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 (పీపుల్స్ న్యూస్):**బుధవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, స్టోర్స్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

# అమరుల యాది తో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాటం

**ఏటూరునాగారం లో రామాలయం గుడి నుండి**
**ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.**
**బైక్ ర్యాలీ ని ప్రారంభించిన సోసైటీ అధ్యక్షులు**
**తాళ్లపల్లి నరేందర్ గౌడ్**
**గర్జించిన కల్లు గీత కార్మికులు**
**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన**
**గుండెబోయిన రవిగౌడ్ జిల్లా**
**కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(పీపుల్స్ న్యూస్):** ఏటూరు నాగారం:ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు తక్షణమే అమలుచేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజునకల్లు గీత అమరుల యాదిలో హక్కుల కై పోరాడుదాం అనే నినాదం తోఆగస్టు 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ని పురస్కరించుకొని బైక్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమం సోసైటీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం కు ముఖ్య అతి దిగా హాజరై మాట్లాడుతు కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు కల్లు గీత అమరుల స్పూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీతసోసైటీ ల ను పునరుద్ధరణ చేయాలనీ. పెండింగ్ లో ఉన్నా టాడి కార్పొరేషన్ మరియు ఎక్స్ గ్రేషియాలు విడుదల చేయాలనీ మెడికల్ బోర్డు సర్టిఫికెట్ లు సులభతరం చేయాలనీ వృత్తి పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ ఏటూరునాగారం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు చిక్క అశోక్ గౌడ్ సంఘం మండల నాయకులు కునూరు అశోక్ గౌడ్. రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ గడ్డం రాజ మొగిలి గౌడ్. మొడెం రమేష్ గౌడ్ఏడుకొండలు. గడ్డం వినయ్ గౌడ్.గడ్డం బిక్షపతి గౌడ్. రాజశేఖర్ గౌడ్. గడ్డం మహేష్ గౌడ్. సప్పిడి వెంకట్రాంనర్సయ్య గౌడ్ సదానందం గౌడ్.తాటి లచ్చులు గౌడ్. కనకసేన గౌడ్. మధు గౌడ్ ప్రభాకర్ గౌడ్ తడుక శ్రీధర్ గౌడ్ తాళ్లపల్లి వెంకటస్వామి గౌడ్. బూర రాజయ్య గౌడ్ తాళ్లపల్లి మోహన్ గౌడ్.సప్పిడి రాము గౌడ్. మొడెం చందు గౌడ్ పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్ తో పాటు 60 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలకు షీ టీమ్స్ అండ - రాచకొండ సిపి జి.సుధీర్ బాబు

**పదిహేను రోజుల్లో 187 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్: బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదు.**



**రాచకొండ, క్రైమ్ బ్యూరో,ఆగస్టు 06, (పీపుల్స్ న్యూస్ ):** బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు బుధవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 187 (మేజర్స్–80 ,మైనర్స్–107) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సీపీ క్యాంపు కార్యాలయం (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 16 నుండి 31 తేదీ వరకు 217 పిర్యాదులు అందినాయని, అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి –36 , షోషల్ మీడియా ద్వారా వేదించినవి–82 , నేరుగా వేదించినవి – 99.వాటిలో క్రిమినల్ కేసులు–4, పెట్టి కేసులు–53, 133 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషారాణి తెలిపారు.

**ముఖ్యమైన కేసులు కొన్ని...,**

ప్రేమ, పెళ్లి పేరుతో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు : షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, కార్పొరేట్ కంపెనీ లో పని చేస్తున్న ఒక యువతికి అదే కంపెనీ లో పనిచేస్తున్న ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడినది. ఆ వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఆమెను వేదించాడు, ఒక వేల ఒప్పుకోకపోతే ఆమె వ్యక్తిగత ఫోటోలను మర్ఫింగ్ చేసి అందరికీ పంపిస్తానని బెదిరించాడు. ఇట్టి విషయమై సదరు యువతి షీ టీమ్ ని సంప్రదించగ నిందితుణ్ణి ని అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేయడమైనది.

**మహిళను వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:**

అందిన పిర్యాదు మేరకు ఒక మహిళకు అదే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. తరువాత ఆమెకు ఫోన్లు చేస్తూ, ఇబ్బంది కరంగా మాట్లాడుతూ, ఆమెతో అసభ్యంగా మాట్లాడుతూ, మానసికంగా వేధిస్తున్నాడు. ఆమె ఫోన్ మాట్లాడకపోతే పని చేసే దగ్గరికి వచ్చి గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

**యువతిని వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:**

అందిన పిర్యాదు మేరకు ఒక ఒక యువతి డిగ్రీ కాలేజీ లో చదువుతుంది. ఆమె ఉండే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. అతనిని ప్రేమించాలని, లేదంటే ఫోటోలు మర్ఫింగ్ చేసి అందరకి పంపుతాను అని బెదిరించేవాడు. అంతే కాకుండా ఆమె చదివే కాలేజీకి వెళ్ళి , ఆమె ఫోన్ మాట్లాడకపోతే కాలేజీ దగ్గరికి వచ్చి అందరిముందు నివ్వ ప్రేమించట్లేదాని గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

**బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు:**

భువనగిరి బస్ స్టాండ్ వద్ద న్యూసెన్స్ చేసు న్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ భువనగిరి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా యువకుడిని అదుపులోకి తీసుకొని అతని పై భువనగిరి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

**అవగాహన కార్యక్రమాలు :**

గత నెల తేదీ 16 నుండి 31 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12110 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు మరియు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

మెట్రో–రైల్ డెకాయ్ఆపరేషన్స్: రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (5) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.

మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని, రాచకోండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు బోనగిరి–8712662598, చౌట్పల్– 8712662599, ఇబ్రహిం పట్నం–8712662600, కుషాయిగూడ–8712662601, ఎల్బీనగర్,–8712662602, మహేశ్వరం–8712665299, మల్కాజ్గిరి–8712662603, వనస్థలిపురం 8712662604, యాదాద్రి –8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి శ్రీమతి టి. ఉషా రాణి, ఇన్స్పెక్టర్లు ఎం.ముని, జె.హానుమంతు జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు మరియు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు

# మొదటి అర్ధ-వార్షిక నేర సమావేశాన్ని సమీక్షించిన డిజిపి జితేందర్







**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 06, (పీపుల్స్ న్యూస్ ) :** డిజిపి కార్యాలయంలో బుధవారం జరిగిన మొదటి అర్ధ–వార్షిక నేర సమావేశాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్, సమీక్షించారు.ఈ సమావేశంలో సిఐడి ఎడిజి చారు సిన్హా నేతృత్వంలోని సిఐడి నిర్వహించగా, ఎడిజి ఎల్ఓ మహేష్ భగవత్, ఎడిజి పర్స్ అనిల్ కుమార్, ఐజి పి అండ్ ఎల్ఎం. రమేష్, రాష్ట్రవ్యాప్తంగా ఎస్పీలు, ఎంజెడ్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి , రేంజ్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్, అలాగే సిపిలు సైబ్ద్ అవినాష్ మొహంతి , రాచకొండ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సమీక్షలో, డిజిపి నేరాల ధోరణులు, శాంతిభద్రతల పరిస్థితులు, ప్రధాన కేసుల దర్యాప్తులో పురోగతి ,. శారీరక నేరాలు, ఆస్తి నేరాలు మరియు మహిళలు , పిల్లలపై నేరాలకు సంబంధించిన అమలు చర్యలను ఎడిజి సిఐడి సమర్పించారు.

**అన్ని నేరాలలో ప్రతి జిల్లా పనితీరు, నేరాల రేటు విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం,**

ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం మరియు అంతర్–విభాగ సమన్వయాన్ని బలోపేతం చేయడం వంటి ముఖ్యమైన అంశాలు ఇందులో ఉన్నాయి.సంవత్సరం మొదటి అర్ధభాగంలో శాంతిభద్రతలను కాపాడటంలో అందరు అధికారుల కృషిని డాక్టర్ జితేందర్ అభినందించారు. ఆర్థిక నేరాలు, వ్యవస్థీకృత నేరాలపై దృష్టి పెట్టడానికి, విజిబుల్ పోలీసింగ్‌ను మెరుగుపరచడానికి ప్రజా భద్రతను నిర్ధారించడానికి అన్ని యూనిట్ అధికారులను డిజిపి ఆదేశించారు. మహిళలు , పిల్లల భద్రత , షీ టీమ్‌లు, ఎహెచ్టీఎస్ లు , భరోసా కేంద్రాల పనితీరుపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది. నేరాల మ్యాపింగ్ ప్రభావవంతమైన నేర నియంత్రణ కోసం డేటా ఆధారిత పోలీసింగ్ వాడకంపై డిజిపి ఉద్ఘాటించారు. పోలీసులు , ప్రజల మధ్య ఎక్కువ నమ్మకాన్ని పెంపొందించడానికి, పోలీస్ స్టేషన్ స్థాయిలో జవాబుదారీతనం, పారదర్శకత , సేవా బట్వాడా మెరుగుపరచాలని ఆయన అన్ని ఫీల్డ్ అధికారులను కోరారు. బుధవారం చివరి ప్రదర్శనను డైరెక్టర్ టిజిసిఎస్‌బి శిఖా గోయెల్ చేశారు.

# బీసీ బిల్లుపై.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం

ఢిల్లీ: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్‌లో ధర్నా సైతం చేపట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలపై బీజేపీ నేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. బీసీ రిజర్వేషన్‌లో ముస్లింలను కలపొద్దని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ముస్లింలు లేకుండా అయితేనే బీసీ బిల్లుకు కేంద్రప్రభుత్వం ఆమోదిస్తుందని బీజేపీ నేతలు అంటున్నారు. అయితే ఈ విషయంపై బీజేపీ, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి.. బీసీ రిజర్వేషన్లపై మాట్లాడారు. అదే సమయంలో బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బీసీ బిల్లు గురించి మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు.భారతదేశంలో అత్యధికంగా బీసీ బిడ్డలు ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలకు సిగ్గుందా.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు ఎందుకు ఆమోదం తెలపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజలను కలిసి కష్టాలు తెలుసుకున్నారని చెప్పుకొచ్చారు. బీసీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయాలని కోరారు. బీసీ బిల్లుపై మోదీ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందని నిలదీశారు ఎమ్మెల్సీ విజయశాంతి.ఈబీసీ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారు: ఎమ్మెల్సీ విజయశాంతిపార్లమెంట్‌లో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అంటున్నారని.. మరి ఈబీసీ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ఎమ్మెల్సీ విజయశాంతి



ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నేతలకు, మోదీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీలను అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బీసీల కోసం ముందడుగు వేసిందని ఉద్ఘాటించారు. మోదీకి బీసీ బిడ్డలు ఎవరు ఓటు వేయరని తెలిపారు. బీసీ బిల్లుకు కేంద్ర మద్దతు తెలపాలని ఎమ్మెల్సీ విజయశాంతి డిమాండ్ చేశారు.కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదు: పాయల్ శంకర్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కి లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజే తాము స్పష్టంగా చెప్పామని గుర్తుచేశారు. బీసీ బిల్లులో ముస్లిం రిజర్వేషన్ ఉంటే కేంద్ర ప్రభుత్వం.. ఈ బిల్లును అమలు చేయడానికి ఒప్పుకోదని స్పష్టం చేశారు. బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని కాంగ్రెస్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారని.. రెండు సంవత్సరాలు అయినా ఒక్క పైసా కూడా ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. (బుధవారం) బీజేపీ కార్యాలయంలో పాయల్ శంకర్ మీడియాతో మాట్లాడారు.రూ.20 వేల కోట్లు బీసీలకు ఇవ్వడానికి ఏ షెడ్యూల్ అడ్డువస్తుందో చెప్పాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిలదీశారు. రాహుల్‌గాంధీ దేశం అంతా తిరుగుతూ తెలంగాణ బీసీలకు 42శాతం అమలు చేస్తున్నామని గొప్పగా చెబుతున్నారని... కానీ తెలంగాణలో ఎక్కడ ఎప్పుడు అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్‌కు ఏనాడూ బీసీని ముఖ్యమంత్రిని చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదని నిలదీశారు. ముస్లింలకు పదిశాతం కట్టబెట్టడానికే కాంగ్రెస్ డ్రామాలు చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అందుకే అక్బరుద్దీన్, అసదుద్దీన్ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో కాంగ్రెస్ ఏనాడూ 20 మంది బీసీలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా 42శాతం బీసీల కోసం కాదని విమర్శించారు. ముస్లింలకి పదిశాతం ఇచ్చి బీసీల హక్కులను కాంగ్రెస్ నేతలు దోచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాం గ్రెస్ కుట్రపూరిత ఆలోచన మానుకోవాలని హితవు పలికారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో బీసీ బిల్లు గురించి కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ద్రోహాలను చరిత్ర నుంచి ఎవరూ తుడిచిపెట్టలేరు: ఎర్రోళ్ల శ్రీనివాస్



హైదరాబాద్,: ప్రజాస్వామ్య వ్యవస్థల గురించి ఉపన్యాసాలు ఇచ్చే ముందు, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పాపాలను గుర్తుచేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాలను భారత దేశ చరిత్ర నుంచి ఎప్పటికీ, ఎవరూ తుడిచిపెట్టలేరని వ్యాఖ్యానించారు.ఆనాడు రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ దేశంలో ఎమర్జెన్సీ విధించిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. ఆ అకృత్యాలు బయటపడతాయనే ఉద్దేశ్యంతో ఎమర్జెన్సీపై వేసిన మాజీ సీజేఐ జస్టిస్ జేసీ షా కమిషన్ నివేదికను ధ్వంసం చేసిన నీతిమాలిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మీద చార్జ్ షీట్ వేసినందుకు ఈడీ ఆఫీసు ముందు ధర్నా చేసి చట్టబద్ధమైన వ్యవస్థను అవమానపరిచిన నీచమైన చరిత్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అని అన్నారుగతంలో అయి నా ప్రస్తుతం అయినా, ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కినంత మాత్రాన ప్రజలు నమ్మరని తెలిపారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక, అరాచక విధానాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయొద్దు :కవిత విసుర్లు

హైదరాబాద్, ఆగస్టు 6 : సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. (బుధవారం) తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయ శంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని స్మరించుకున్నారు ఎమ్మెల్సీ కవిత.జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పేవారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని



ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత.జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు

# మధ్యాహ్న భోజన కార్మికుల పై పోలీసుల ఉక్కుపాదం



హైదరాబాద్ : గత ఐదు నెలలుగా జీతాలు, పెండింగ్ బిల్లులు రాక తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మధ్యాహ్న భోజన కార్మికులు.పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి, డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. మహిళా కార్మికులందరినీ బలవంతంగా పోలీసు వ్యాన్లలో ఎక్కించి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు.పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా తమను అరెస్టు చేయడంపై మహిళా కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..? ఇదేనా ప్రజా పాలన? అని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. బడి పిల్లలకు భోజనం పెట్టే వ్యవస్థను కూడా సరిగ్గా నడపలేని ఈ చేతగాని రేవంత్ సర్కార్ తీరుపై కార్మికులు మండిపడ్డారు.

# బీఆర్ఎస్‌పై బాలరాజు సంచలన వ్యాఖ్యలు

నాగర్ కర్నూలు, ఆగస్ట్ 06: బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.. ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్ట కాలంలో పార్టీ అది నాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ ( గువ్వల బాలరాజు) రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్..జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని చెప్పుకొచ్చారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం



చేశారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు.భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.గుడ్ బై.. ఎందుకంటే.భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. ఆ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. పార్టీకి కు రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదన్నారు. ఎంతో ఆలోచించి.. ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకుని అనంతరం బాధతో పార్టీని వీడుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని స్పష్టం చేశారు. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉన్నా.. భవిష్యత్తు కోసం తప్పడం లేదంటూ ఆ లేఖలో గువ్వల బాలరాజు వివరించారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా..మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.

# సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి : హరీశ్‌రావు



హైదరాబాద్ : మొట్ట మొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యే పై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గం. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు, రౌడీమూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదు. మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటాం. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

# మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



సూర్యాపేట : మళ్లీ కేసీఆర్ వస్తాడు.. కాళేశ్వరం నీరు రైతులకు అందిస్తారని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శిం చారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్ష న్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు.అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాల ని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయిం చుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చు కునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక జయశంకర్ సార్ : హరీశ్‌రావు



హైదరాబాద్ : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు.భవిష్యత్ తరాలకు జయశంకర్ గారి స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చిండు సీఎంగా కేసీఆర్. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# స్త్రీలను గౌరవించడం నేర్చుకోండి కాంగ్రెస్ నేతలకు :మెతుకు ఆనంద్

వికారాబాద్ : అందాల పోటీలు పెట్టడం కాదు ముందు స్త్రీలను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలకు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. నిన్న మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు.తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రా రెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే, అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి



నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగపరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని, రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ముందు మీరు మహిళలను గౌరవించండి. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా, టీవీ చర్చా కార్యక్రమాల్లో, మీడియా సమావేశాల్లో మహిళల హుందాతనానికి భంగం కలిగించేలా మీరు వ్యాఖ్యానిస్తుంటే, మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిమ్మల్ని అనుసరిస్తూ.. మహిళలను ప్రత్యక్షంగా వేదికలపైన సైతం కించపరుస్తూ శునకానందం పొందుతున్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

రామవరం, ఆగస్ట్ 06 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం పట్టణంలోని టూ ఇంక్లైన్ ఏరియా నివాసి కోలపురి తులసి రామ్ (62) రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి. మంగళవారం ఉదయం చాతి నొప్పితో ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. డాక్టర్ సలహా మేరకు ఖమ్మం తరలిస్తుండగా



మార్గం మధ్యలో గుండెపోటుకు గురై చనిపోయారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీంతో పెద్ద కుమార్తె బుధవారం తండ్రికి తలకొరివి పెట్టింది.

## రాష్ట్రంలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు, నియామకాలు.




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది. అలాగే, వెయిటింగ్‌లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ టీపీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది.అలాగే సాలూరు మున్సిపల్ కమిషనర్ గా టి.టి.రత్నకుమార్, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సహాయ కమిషనర్ గా డి. కొండయ్యలను నియమించింది. కదిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి ప్రహ్లాద్ ను కమలాపురం మున్సిపల్ కమిషనర్ పోస్టుకు బదిలీ చేస్తూ.. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దిశగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ను ఆదేశించారు

## అన్నదాతల్లో అయోమయం లబ్ధిదారుల్లో వ్యత్యాసం

- **పీఎం కిసాన్. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల్లో వ్యత్యాసం**
- **రెండు పథకాలు.. లక్ష్యం రైతుకు పెట్టుబడి సాయం**
- **కేంద్ర జాబితాలో ఉన్న లబ్ధిదారులు.. రాష్ట్ర జాబితాలో లేరు**
- **రూ.5 వేలు పడిన వారికి రూ.2 వేలు పడలేదు..**
- **రెండు పథకాల మధ్య 3 68.864 30 మంది రైతులు**

**నరసరావుపేట:** అన్నదాత సుఖీభవ.. ఇది రాష్ట్ర ప్రభుత్వ పథకం.. పీఎం కిసాన్.. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. రెండు పథకాల లక్ష్యం ఒక్కటే అన్నదాతకు పెట్టుబడి సాయం అందించడం. ఇంత వరకు బాగానే ఉంది. లబ్ధిదారుల ఎంపికలో రెండు పథకాలకు పొంతన లేదు. ఒక పథకం జాబితాలో ఉన్న లబ్ధిదారులు.. మరో పథకం జాబితాలో లేరు. పీఎం కిసాన్ పథకం కింద రూ.2 వేలు నగదు జమ అయిన అన్ని ఖాతాలకు.. అన్నదాత సుఖీభవ సొమ్ము రూ.5 వేలు జమ కాలేదు. ఇదే పరిస్థితి అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారులది. పీఎం కిసాన్‌కు అర్హత ఉంటే.. సుఖీభవ పథకానికి ఎలా అనర్హులం అవుతామంటూ.. బాధితులు ప్రశ్నిస్తున్నారు. సుఖీభవ పొందిన తమకు.. పీఎం కిసాన్ ఎందుకివ్వరని సదరు రైతులు నిలదీస్తున్నారు. ఇలాంటి లబ్ధిదారులు వందల్లో ఉంటే ఎక్కడో పొరపాటు జరిగిందని భావించవచ్చు. ఈ సంఖ్య వేలల్లో ఉంది. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల్లో.. ఒక దానికి లబ్ధి చేకూరి, మరో పథకం వర్తించని రైతులు, రైతు సేవా కేంద్రాల



చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కానీ, వారి సందేహాలను నివృత్తి చేసే వారు కానరావడం లేదు. రెండు పథకాలకు ఒకే లబ్ధిదారుల జాబితా లేదని అధికారులు చెప్పకనే చెబుతున్నారు. పీఎం కిసాన్ పథకానికి 2019 వెబ్ ల్యాండ్ ప్రకారం లబ్ధిదారులను గుర్తించారని, సుఖీభవ పథకానికి 2005 జూన్ నాటి వెబ్ ల్యాండ్ ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరిగిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.ఈకేవైసీ మతలబు ఏమిటో?ఈకేవైసీ కాలేదని, ఇంటి మ్యాపింగ్ జరగలేదని, 1బీ నమోదు కాలేదని తదితర అంశాలతో అర్హులైన రైతుల పేర్లను అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితా నుంచి అదికారులు తొలగించారు. ఇక్కడ తొలగించిన లబ్ధిదారులకు పీఎం కిసాన్ పథకం వర్తించింది. వీరి బ్యాంకు ఖాతాలకు రూ.2 వేలు జమ కావడం గమనార్హం. ఈకేవైసీ పీఎం కిసాన్ పథకానికి ఉంది. అయితే అక్కడ ఉన్న ఈకేవైసీ.. సుఖీభవకు ఎందుకు కాలేదు.? రెండు ఈకేవైసీలు ఒకటి కాదా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మ్యాపింగ్ అయిన లబ్ధిదారులకు కూడా సుఖీభవ వర్తించలేదు. ఇలాంటి వారు కూడా వేలల్లోనే ఉన్నారు.మూడు జిల్లాల్లో బాధితులు ఇలా..పల్నాడు జిల్లాలో 37,681, బాపట్ల జిల్లాలో 17,241, గుంటూరు జిల్లాలో 13,942 మంది రైతులు పీఎం కిసా నన్ను కోల్పోయారు. మూడు జిల్లాల్లో 68,864 మంది రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు రూ.5 వేలు జమ కాలేదు. అలాగే పీఎం కిసాన్ పథకం లబ్ధిపొందిన వారు కూడా.. సుఖీభవకు దూరమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏటా రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తానని హామీ ఇచ్చింది. రెండు పథకాల జాబితాలను పరిశీలించి.. అర్హులకు రెండు పథకాల సొమ్ము ఇచ్చేలా చర్యలు తీసుకుంటేనే... ప్రభుత్వ హామీ నెరవేరుతుంది.

## గుంతకల్లు మీదుగా రెండు ప్రత్యేక రైళ్లు




**గుంతకల్లు:** ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి గుంతకల్లు రైల్వే డివిజన్ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. బెంగళూరు–బీదర్ (06519) ప్రత్యేకరైలు ఈ నెల 14న బెంగళూరులో రాత్రి 9–15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం పదకొండున్నరకు బీదర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06520) ఈ నెల 15న బీదర్‌లో మధ్యాహ్నం రెండున్నరకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం నాలుగున్నరకు బెంగళూరుకు చేరుతుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురంగుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, షాహాబాద్, కలబురగి, హొమ్నాబాద్ స్టేషన్ల మీదుగా బీదర్‌కు వెళ్తుందన్నారు. అలాగే కోయంబత్తూరు–జైపూర్ ప్రత్యేక వీక్లీ రైలు ఈనెల 7 నుంచి సెప్టెంబరు 4 వరకూ గురువారాలలో కోయంబత్తూరులో ఉదయం రెండున్నరకు బయల్దేరి రెండో రోజు (శని వారాలలో) మధ్యాహ్నం 1–25 గంటలకు జైపూర్‌కు చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06182) ఈనెల 10 నుంచి సెప్టెంబరు ఏడు వరకూ ఆదివారాలలో రాత్రి 10–05 గంటలకు జైపూర్‌లో బయల్దేరి మూడో రోజు (బుధవారాలలో) ఉదయం ఎనిమిదిన్నరకు కోయంబత్తూరుకు చేరుకుంటుందన్నారు.ఈ రైలు తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పట్టై, కాట్పాడి, రేణిగుంట, కడప, యర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూ, కామారెడ్డి, నిజామాబాద్, ముద్‌ఖేడ్, నాందేడ్, పూర్ణా, హింగోలి, వాసిం, అకోలా, భూస్వాల్, జల్‌గావ్, నందుర్‌బర్, ఉద్నా, భరుచ్, బడోదర, గోద్రా, రత్లం, జవోరా, మండ్‌సర్, నిమచ్, చిత్తౌర్‌ఘర్, చందేరియా, భిల్వారా, బిజయ్‌నగర్, నాసిరాబాద్, అజ్మీర్, కిష్ణఘర్ స్టేషన్ల మీదుగా జైపూర్‌కు చేరుకుంటుందన్నారు.

## ఏపీ కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు

**అమరావతి, ఆగస్ట్ 06:** స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంబి స్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. అలాగే తన సింగపూర్ పర్యటనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం వివరించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్



క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు.ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీలు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీజీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.

## మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ప్రధాన సాక్షి సంచలన వ్యాఖ్యలు



**కడప:** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక విషయాలు బయటపడుతున్నాయి. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మాజీ సీఎం జగన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో అనేక అక్రమాలు, దందాలు జరిగాయని ఆరోపించారు.మాజీ సీఎం జగన్ మాటలతో జిల్లాలో వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారని వివేకా హత్య కేసు సాక్షి దస్తగిరి అన్నారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, తమ్ముడు అహ్మద్ బాషా అండతో.. రాయచోటిలోని జగన్ అనుచరులు భూకబ్జాలు చేశారని ఆరోపించారు. రాయచోటిలో జాఫర్‌బేగ్ అనే వ్యక్తి స్థలాన్ని అంజాద్ కబ్జా చేశారని పేర్కొన్నారు. కబ్జాపై జాఫర్‌బేగ్ కోర్టుకు వెళ్లగా ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. దాంతో జాఫర్‌బేగ్‌పై వైసీపీ నాయకులు దాడి చేసి బెదిరించారని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో నష్టపోయిన బాధితులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని దస్తగిరి కోరారు.అయితే నిన్న వివేకా హత్య కేసు దర్యాప్తు పూర్తయినట్లు సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ఒక వేళ సుప్రీంకోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణ కొనసాగిస్తామని చెప్పింది. కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుణంగా ముందుకువెళ్తామని సీబీఐ వెల్లడించిన విషయం తెలిసిందే

## రేషన్ పంపిణీలో గోల్‌మాల్ లబ్ధిదారులు చనిపోయినా

**బాపట్ల:** రేషన్ సరుకులు.. అర్హులకు మాత్రమే అందాలి. అయితే అది, కారుల నిర్లక్ష్యం కారణంగా సరుకుల పంపిణీలో గోల్మాల్‌తో పాటు ప్రజాధనం పెద్దమొత్తంలో వృథా అవుతోంది. జిల్లాలో రేషన్ లబ్ధిదారుల్లో మృతులు ఉన్నారంటే ఆశ్చర్యం కాదు. ఇక ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్థికంగా స్థితిమంతులు, పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన వారు.. ఇలా ఎందరో ఇప్పటికీ రేషన్ కార్డుల్లో ఉన్నారు. వీరందరూ నెలనెలా ఠంచనుగా రేషన్ సరుకులు పొందుతుండటంతో ప్రభుత్వంపై పెనుభారం పడుతోంది. దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ–కేవైసీ పక్కాగా అమలు చేస్తే అనర్హులను కార్డుల్లో నుంచి తొలగించవచ్చు. కానీ మూడు నెలలుగా ఈ–కేవైసీ ప్రక్రియను అధికారులు ఓ ప్రహసనంగా మార్చేశారు. ప్రభుత్వం గడువు పొడిగించుకుంటూ వెళ్తుండటంతో ఈ–కేవైసీ నూరు శాతం జరగడంలేదు. ఇదే అవకాశంగా డీలర్లు రేషన్ సరుకులను పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.బాపట్ల: అర్హులకు మాత్రమే రేషన్ ఫలాలు అందడంతో పాటు బియ్యం పక్కదారి పట్టడానికి వీలులేదన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే క్షేత్రస్థాయిలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు ఉంటున్నాయి. ఈకేవైసీ ప్రక్రియ నత్తనడకనే సాగు తుండటంతో అర్హత లేకపోయినా పలువురు లబ్ధి పొందుతున్నారని సమాచారం. ప్రజాధనం వృథాకు అడ్డుకట్ట పడాలంటే ఈ–కేవైసీతో పాటు క్షేత్రస్థాయి సర్వేతోనే సాధ్యమవుతుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నా..



అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. అర్హులకు లబ్ధి చేకూరడం ఎంత ముఖ్యమో అనర్హుల ఏరివేత కూడా పక్కాగా ఉండాలని పాలకులు చెప్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవడంలేదు. గత ప్రభుత్వం అనర్హుల ఏరివేతపై దృష్టి పెట్టకపోగా... ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొంది. రాజకీయ సిఫార్సులే ప్రామాణికంగా రేషన్ కార్డులను ఇబ్బడిముబ్బడిగా జారీ చేయడంతో జిల్లాలో కార్డుదారులు అమాంతం పెరిగిపోయారు. ఏటికేడు లబ్ధిదారుల సంఖ్యలో పెరుగుదల నమోదు కావడమే తప్ప తొలగించిన వారి సంఖ్య కనిపించదు. అయితే అర్హులు ఎందరో రేషన్ ఫలాలు అందుకోలేక పోతున్నారు. వారిని అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంతో సరిపెడుతున్నారే కానీ కనికరించడంలేదు. బయోమెట్రిక్‌ను దుర్వినియోగిస్తూ కుటుంబంలో చనిపోయిన వారు ఉన్నా.. వారి సమాచారం ఇవ్వకుండా రేషన్ లబ్ధి పొందుతున్నవారూ ఉన్నారు.అనర్హులతో రూ.3 కోట్ల వ్యయ గుంటూరు, పల్నాడు, పరిధిలో దాదాపు రెండున్నర లక్షల మంది అర్హత లేకపోయినా రేషన్ ఫలాలు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. దాదాపు 21 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం మూడు జిల్లాల పరిధిలోని కార్డుదారుల కోసం కేటాయిస్తోంది. ఇందుకు సగటున రూ. వంద కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. కానీ అనర్హులు రేషన్ లబ్ధి పొందుతుండడం వల్ల ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.3 కోట్లు అదనంగా ఖర్చవుతున్నట్లు తెలుస్తోంది.విభాగాల మధ్య లోపం.అనర్హుల ఏరివేత పక్కాగా జరగాలంటే జిల్లా పౌరసరఫరాల శాఖతో పాటు మండలాల పరిధిలోని రెవెన్యూ విభాగం కూడా సమన్వయంతో అడుగులేయాలి. కానీ క్షేత్రస్థాయిలో అది లోపించింది. మరణ ధ్రువీకరణ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా అందిస్తే తప్ప రెవెన్యూ విభాగం మరణాలపై స్పదించడం లేదన్న విమర్శలున్నాయి. ఈ పత్రాన్ని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయగానే ఆటోమెటిక్‌గా వారి పేరు రేషన్ కార్డు నుంచి తొలగించబడుతుంది. కానీ ఈ పని అందరూ స్వచ్ఛందంగా చేయకుండా ఏళ్ల తరబడి లబ్ధిపొందుతూనే ఉన్నారు. సచివాలయ సిబ్బంది కూడా మరణాలపై దృష్టి పెట్టడం లేదు. పౌర సరఫరాల శాఖ ఈ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో అంతిమంగా ప్రభుత్వ ఖజానాపై ఆదనపు భారం పడుతోంది.

## లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం సిట్ విచారణకు సంస్థ ప్రతినిధులు



**విజయవాడ :** లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. లిక్కర్ స్కాం కేసులో సిట్ ఎదుట విచారణకు ప్రాజెక్ట్స్ ఎండి చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివా రెడ్డి హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత సంస్థ ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు వారు బుధవారం) విచారణకు హాజరయ్యారు.లిక్కర్ స్కాం కేసులో సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. ఈ విషయంపై ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు సిట్ అధికారులు.లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిన్న వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న ఏసీబీ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## కలియుగం ఎలా ఉంటుందో కనిపిస్తోంది చంద్రబాబు పాలనపై వైఎస్ జగన్ సెటైర్లు

**అమరావతి:** ఏపీలో చంద్రబాబు పాలన చూస్తుంటే కలియుగం అంటే ఎలా ఉంటుందో కనిపిస్తుందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులు నడిపిస్తున్నారని ఆరోపించారు. ఏ తప్పు చేయకపోయినా బురదవేసి కడుక్కోమంటున్నారని విమర్శించారు. వైసీపీ లీగల్ సెల్ ప్రతినిధులతో మంగళవారం నాడు వైఎస్ జగన్‌ను సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్రమ కేసులు ఎదుర్కొంటున్న నాయకులు, కార్యకర్తలకు న్యాయ సహాయం అందించాలని సూచించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లాయర్లు అందించిన సేవను ఎప్పటికీ మరిచిపోమని స్పష్టం చేశారు.మూడేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది వైసీపీనే అని వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని జగన్ 2.0లో ప్రత్యేకంగా గుర్తిస్తామని తెలిపారు. పార్టీకి పనిచేసే వారికోసం డేటాబేస్ పెడుతున్నామని చెప్పారు. దీని ఆధారంగానే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం ఎవరు కష్టపడతారో.. వారికే వచ్చే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. త్వరలోనే యాప్ విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా ఈ యాప్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని



పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.. తప్పుచేయకపోయినా దెబ్బలు తింటున్న వ్యక్తికి ఎంత బాధ ఉంటుందో, అన్యాయంగా బాధ పెట్టిన వ్యక్తికి కూడా అర్థం కావాలని అన్నారు. ఇప్పుడు ఇబ్బంది పెట్టిన అధికారులపై కచ్చితంగా యాక్షన్ ఉంటుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం మరిచిపోయిందని వైఎస్ జగన్ అన్నారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని విమర్శించారు. లిక్కర్‌లో అవినీతి విపరీతంగా ఉందని.. ఎమ్మార్పీకి మించి మద్యం అమ్ముతున్నారని, ప్రతి గ్రామంలోనూ వీధికో బెల్టు షాపు ఉందని అన్నారు. ఉచిక ఇసుక పేరుతో దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఉచిత ఇసుక ఎవరికి ఇస్తున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, కొంతమంది పోలీసులు దగ్గరుండి పేకాట క్లబ్బులు నడిపిస్తున్నారని అన్నారు.అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతుందని వైఎస్ జగన్ అన్నారు. చదరపు అడుగుకు రూ.10వేలు ఖర్చు చేస్తున్నారని.. చదరపు అడుగుకు రూ.4 వేలు పెడితే ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయని తెలిపారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 10 శాతం ఇచ్చి 8 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

# ఒక పార్టీని టార్గెట్ చేస్తారా ఎంపీపై సుప్రీం అసహనం రూ.10 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ పథకాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేరు వాడుకోవడంపై మద్రాసు హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. ప్రభుత్వ పథకాల్లో సీఎం ఫోటోలను ఉపయోగించే విధాన్ని దేశమంతా అనుసరిస్తోందని, పిటిషనర్‌కు నిజంగానే అంత ఆందోళన ఉంటే ఒక పార్టీనే ఉద్దేశించి కాకుండా అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాలు చేయలేదని నిలదీసింది. 'మీ రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేయవద్దు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్ వేసిన అన్నాడీఎంకే ఎంపీ సీవీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధించింది'విత్ యు స్టాలిన్' పేరుతో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల మద్రాసు హైకోర్టులో షణ్ముగం సవాలు చేశారు. దీనిపై ప్రజా సంక్షేమ పథకాల్లో జీవించి ఉన్న నేతల పేర్లు వాడొద్దంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. రాజకీయ నేతల పేర్లతో ఉన్న పథకాలపై గతంలో ఇచ్చిన తీర్పుల్లో ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, పలు ప్రభుత్వ పథకాల్లో సీఎంలు, ప్రధాని ఫోటోలను ఉపయోగించే విధానాన్ని దేశమంతా అనుసరిస్తోందని, ఇందుకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతిచ్చిందని పేర్కొంది. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేయవద్దని అసహనం వ్యక్తం చేస్తూ మద్రాసు హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను తోసిపుచ్చింది.

# తండ్రిపై ప్రేమతో అన్నను చంపేందుకు తెగించిన పోలీస్



**మధ్యప్రదేశ్ :** తండ్రిపై ప్రేమ ఆ పోలీసులో ప్రతీకార జ్వాలల్ని రగిల్చింది. నాన్న మరణానికి కారణమైన సోదరుడిని ప్రాణాలతో విడిచి పెట్టకూడదని పంతం పట్టాడు. రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా, అతడి పగ పెరుగుతూ పోయిందే తప్ప తగ్గలేదు. ఇక వేచి చూసే ఓపిక అతడిలో నశించిపో యింది. జైల్లో ఉన్న అన్నను బయటకు రప్పించేందుకు పోలీస్ డిపార్ట్‌మెంట్లో పరిచయాలను వాడుకున్నాడు. తన చేతికి మట్టి అంటకుండా ఉండాలని ముందుగానే నేరస్థులకు కిరాయి ఇచ్చి డీల్ కుదుర్చుకున్నాడు. పథకం ప్రకారం, అన్న జైలు నుంచి పెరోల్‌పై బయటకు రాగానే సినిఫక్కీ తరహాలో మర్డర్ చేశాడు. కల్పన కంటే వాస్తవం ఇంకా భయంకరంగా ఉంటుందనేందుకు మధ్యప్రదేశ్ లోని శివ్‌పురిలో జరిగిన ఈ హత్యోదంతమే నిదర్శనం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 2017లో, రిటైర్డ్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ సింగ్ తోమర్, అతడి పెద్ద కుమారుడు అజయ్ తుపాకీతో కాల్చి హత్య చేశాడు. ఈ ఘటనలో సింగ్ మరో కుమారుడు భాను తోమర్ తృటిలో తప్పించుకున్నాడు. ఆ తర్వాత తల్లి, సోదరుడు సాక్ష్యం చెప్పడంతో.. అజయ్ కు కోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. మరో పక్క కారుణ్య నియామకం ద్వారా పోలీసు ఉద్యోగంలో చేరిన భాను తోమర్ అజయ్ పై ప్రతీకారం తీర్చుకునేందుకు వేచి చూశాడు. గత నెలలో, 40 ఏళ్ల అజయ్ పెరోల్ పై జైలు నుంచి బయటకు వచ్చాడు. తొమ్మిది రోజుల తర్వాత, జూలై 23న, అతడు తన 17 ఏళ్ళ కొత్త స్నేహితురాలితో శివపురి నుండి గ్వాలియర్ కు కారులో ప్రయాణిస్తున్నాడు. అయితే, ఆ అమ్మాయి ఒక ద్రోహి అని అప్పుడు అజయ్ కు తెలియదు. కాసేపటి తర్వాత బాత్రూంకు వెళ్లాలంటూ ఆమె హైవేపై కారు ఆపించింది. ఆమె దిగి పక్కకు వెళ్లిపోయిన వెంటనే కొందరు దుండగులు కారును చుట్టుముట్టి అజయ్ పై బుల్లెట్ల వర్షం కురిపించారు. అజయ్ కు పెరోల్ మంజూరు అయినప్పటి నుంచి హత్యకు నేరస్థులతో కలిసి కుట్ర పన్నాడు భాను తోమర్. ఇండోర్ జువైనల్ హోమ్ నుండి తప్పించుకున్న 17 ఏళ్ల అమ్మాయికి అజయ్ తో స్నేహం చేయమని చెప్పాడు. హత్య చేసేందుకు కుష్వాహా అనే కరుడుగట్టిన నేరస్థుడిని నియమించుకున్నాడు. అజయ్ హత్య కోసం లక్ష రూపాయలకు డీల్ కుదుర్చుకున్నాడు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం భాను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ధర్మేంద్ర అనే వ్యక్తితో సంప్రదింపులు జరిపాడు. సీసీటీవీ ఫుటేజీల పరిశీలనలో భాను చేసిన కుట్రను పోలీసులు గుర్తించారు. కుట్రలో భాగమైన ధర్మేంద్ర, భాను బంధువు మోనేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. యువతిని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే, ప్రస్తుతం భాను తోమర్ బ్యాంకాక్ లో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. భానుని పట్టుకునేందుకు లుకవుట్ నోటీసులు జారీ చేశారు. కుటుంబంలో చెలరేగిన కలహాలే ఈ హత్యలకు దారితీశాయని పోలీసులు నిర్ధారించారు.

# మహువా మొయిత్రా, పినాకి మిశ్రా వివాహ విందు బహు పసందు



**ఢిల్లీ::** తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా – బిజు జనతాదళ్ మాజీ ఎంపీ పినాకి మిశ్రా వివాహ విందు సందడి సందడిగా సాగింది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ వర్గాల నాయకులు హాజరయ్యారు. మే 30న జర్మనీలో జరిగిన ఒక ప్రైవేట్ వేడుకలో మొయిత్రా – మిశ్రా జంట వివాహం చేసుకున్న రెండు నెలల తర్వాత హస్తినలోని హోటల్ లలిత్‌లో రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు. హస్తినలో జరిగిన రిసెప్షన్‌లో, శ్రీమతి మొయిత్రా బంగారు ఎంబ్రాయిడరీ, ఇంకా సాంప్రదాయ బంగారు ఆభరణాలు ధరించి ఎరుపు చీరలో కనిపించారు. శ్రీ మిశ్రా ఎరుపు ఎంబ్రాయిడరీ బార్డర్‌తో కూడిన క్లాసిక్ తెల్లటి సాంప్రదాయ దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రంజీత్ రంజన్ సహా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, ఎంపీలు, అనేక మంది ప్రముఖులు ఈ విందుకు హాజరయ్యాం. పార్లమెంటరీ ప్రసంగాలకు పేరుగాంచిన శ్రీమతి మొయిత్రా, పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ నుండి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక, సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాది, సెయింట్ స్టీఫెన్స్ కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అయిన మిశ్రా, 1996లో కాంగ్రెస్ టికెట్‌పై పూరీ నుండి మొదటిసారి లోక్‌సభలోకి ప్రవేశించారు. ఇక, సోషల్ మీడియాలో మొయిత్రా – మిశ్రా పెళ్లి విందు ఫొటోలు షేర్ చేస్తూ నేతలు కొత్త జంటకి తమ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే, వధువు మొయిత్రా వయస్సు ఇప్పుడు 50ఏళ్లు కాగా, వరుడు పినాకి మిశ్రా వయస్సు 65 సంవత్సరాలు.


# ఎన్నికల వేళ ఖుష్బూ సంచలన కామెంట్స్ డీఎంకే బండారం బయటపెడతా

### బీజేపీ ఉపాధ్యక్షురాలు ఖుష్బూ



**చెన్నై:** ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలన్నీ డీఎంకే ప్రభుత్వం అమలు చేస్తున్నట్లుగా స్టిక్కర్లు వేసుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నటి ఖుష్బూఆరోపించారు. డీఎంకే ప్రభుత్వం గత నాలుగేళ్లలో చేసిన అవినీతి అక్రమాలను త్వరలోనే బహిర్గతం చేస్తానని, పాలకుల అసలు రంగు బయటపడుతుందన్నారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం రైతులకు, విద్యార్థులకు, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అవి అర్హులకు చేరకముందే ఆ పథకాలకు డీఎంకే ప్రభుత్వ స్టిక్కర్లు, ప్రత్యేకించి స్టాలిన్ ఫొటోల స్టిక్కర్లు అతికించి, ఆ పథకాలన్నీ తమవిగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, బాలికలకు, యువతులకు, వృద్ధులకు భద్రతలేదని, అత్యాచారాలు, హత్యలు, నేరాలు రోజురోజుకూ అధికమవుతున్నాయే గానీ తగ్గటం లేదని ఖుష్బూ ఆరోపించారు.. హోం మంత్రిత్వ శాఖ నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ ఎలాంటి చర్యలు చేపట్టకుండా అచేతనంగా ఉంటూ తమ ప్రభుత్వం కోసం గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. త్వరలోనే ప్రజలంతా డీఎంకే పాలనకు చరమగీతం పాడనున్నారని ఖుష్బూ జోస్యం చెప్పారు.

# ఉత్తరాఖండ్ జలప్రళయం 28 మంది కేరళ పర్యాటకుల బృందం గల్లంతు



**ఉత్తరాఖండ్:** జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు. తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం 8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్టు లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలు సమర్పించండి ఈసీకి సుప్రీం ఆదేశం




**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరపు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ధరాలీ జలప్రళయంలో ఐదుకు పెరిగిన మృతుల సంఖ్య



**క్లౌడ్‌బస్ట్ :** కారణంగా ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీగ్రామాన్ని ముంచెత్తిన జలప్రళయం మృతుల సంఖ్య 5కు పెరిగింది. ఈ దుర్ఘటనలో మంగళవారమే నాలుగు మృతదేహాలు లభ్యం కాగా బుధవారం నాటి సహాయక చర్యల్లో మరో వ్యక్తి మృతదేహం దొరికింది. దాంతో మొత్తం మృతుల సంఖ్య 5కు పెరిగింది. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ధరాలీ గ్రామం పూర్తిగా కొండలు, గుట్టల నడుమ ఉండటంతో ఆ కొండలు, గుట్టలపై ఇండియన్ ఆర్మీ, విపత్తు నిర్వహణ బలగాలు గాలిస్తున్నాయి. అక్కడక్కడ చిక్కుకున్న మొత్తం 150 మందిని కాపాడాయి. ఆచూకీ లేని మరికొందరి కోసం ఇంకా సెర్చింగ్ కొనసాగుతోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. సమాచారం అందు కున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

# స్నేహితుడ్ని అడ్డుకుని దళిత మహిళపై సామూహిక అత్యాచారం



**భోపాల్:** ఒక మహిళ తన స్నేహితుడితో కలిసి విహారయాత్ర కోసం అటవీ ప్రాంతానికి వెళ్లింది. అక్కడ ఫొటోలు దిగుతుండగా కొందరు వ్యక్తులు వచ్చారు. స్నేహితుడ్ని కొట్టి అడ్డుకున్నారు. దళిత మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక యువతి తన స్నేహితుడితో కలిసి చుర్హాట్ అటవీ ప్రాంతానికి విహార యాత్ర కోసం వెళ్లింది. అడవిలోని కాలి బాటలో మరింత లోపలకు వారు వెళ్లారు. అక్కడ ఫొటోలు దిగారు. కాగా, ఐదుగురు వ్యక్తులు అక్కడకు చేరుకున్నారు. కర్రతో స్నేహితుడి తలపై కొట్టారు. ఇద్దరు వ్యక్తులు అతడ్ని పట్టుకున్నారు. ముగ్గురు వ్యక్తులు ఆ యువతిని దూరంగా లాక్కెళ్లారు. అక్కడ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని వారిని హెచ్చరించారు. ఇద్దరి మొబైల్ ఫోన్స్ తీసుకుని అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు స్నేహితుడితో కలిసి అటవీ ప్రాంతం నుంచి బయటపడిన దళిత యువతి సమీపంలోని గ్రామానికి చేరుకున్నది. అక్కడున్న కార్మికులకు జరిగిన విషయం చెప్పింది. దీంతో గ్రామ సర్పంచ్ సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాధిత దళిత యువతిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. నిందితుల కోసం ఆ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. యువతిపై సామూహిక అత్యాచారానికి సంబంధించిన ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# పూర్తిస్థాయిలో అందుబాటులోకి ఎయిరిండియా అంతర్జాతీయ సర్వీసులు



**అహ్మదాబాద్ :** ఎయిరిండియా అంతర్జాతీయ సర్వీసులు అక్టోబర్ 1 నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని ఎయిరిండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్‌బుధవారం వెల్లడించారు. అన్ని విమానాల్లో భద్రతా తనిఖీలుపూర్త య్యాయని, ప్రయాణికులకు ఇకపై ఎలాంటి ఆవాంతరాలు కలుగబోవనే పూర్తి విశ్వాసంతో అంతర్జాతీయ అంతర్జాతీయ సర్వీసులను పునఃప్రారంభిం చబోతు న్నామని క్యాంప్‌బెల్ తెలిపారు. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 240 మంది మరణించారు. విమానంలో భద్రతాలోపంవల్లే ఈ ప్రమాదం జరిగిందని తేలింది. దాంతో విమానాల్లో భద్రతా తనిఖీల కోసం అంతర్జాతీయ సర్వీసులను నిలిపేశారు. తొలి దశలో భాగంగా ఆగస్టు 1 నుంచి కొన్ని సర్వీసులను పునరుద్ధరించారు. తొలిదశ పునరుద్ధరణ ప్రక్రియ సెప్టెంబర్ ఆఖరు వరకు పూర్తికానుంది. అక్టోబర్ 1 నుంచి మలిదశలో భాగంగా అంతర్జాతీయ సర్వీసులను పూర్థిస్థాయిలో పునరుద్ధరించనున్నారు.

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే




నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెద ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెదధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు.

# అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత

## • ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి

**హైదరాబాద్,ఆగస్ట్6:** అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు– పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు– పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు– పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి



కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం.ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ ఆక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు– తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు– పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు–న్నట్లు– గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు– పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

# తెలంగాణ ఉద్యమ పితామహుడు

## ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా




**వరంగల్,ఆగస్ట్6:** తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడం ద్వారా ఆజన్మాంతం తెలంగాణ కోసం పరితపించిన ధీశాలి దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్. మన వనరులపై మనకే పూర్తి అధికారం కావాలని రావాలని గొంతెత్తి పోరాడారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం అని నిర్మొహమాటంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు–నిధులు–నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జన్మించారు. తెలంగాణ కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోయారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం కలిగి తెలంగాణ గొంతుకను అనేక సందర్భాల్లో అనేక చోట్ల వినిపించారు. బెనారస్ యూనివర్శిటీ– నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర పక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

## – కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి

**అమరావతి,ఆగస్ట్6:** సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్టరుకు రూ.50–రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100– రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బా ర్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022–25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.



సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తగ్గుదల నమోదవుతోంది. దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది.

# నిరంతరం ప్రజల పక్షం నిలిచేది సిపిఐ పార్టీనే

**ప్రజలకిచ్చిన సూఫర్ సిక్స్ హామీలను కూటమిప్రభుత్వము తక్షణమే అమలు చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి**

**శింగనమల :**శింగనమల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ 11వ మహాసభలు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి, జాఫర్, సహాయ కార్యదర్సులు పాల్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ లు హాజరయ్యారు, ముందుగా రామాలయం దగ్గర సిపిఐ జిల్లా కార్యదర్శి సీ,జాఫర్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ర్యాలీతో బయలుదేరి వాసవి కళ్యాణ మండపంలో నియోజకవర్గ మహాసభ నిర్వహించారు. ఈ సభకు నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ, కమ్యూనిస్టుల పురిటి గడ్డ శింగనమల మండలమని, మండలంలోని తరిమెల, ఇల్లూరు గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు నాగిరెడ్డి, నీలంరాజశేఖర్ రెడ్డి,నీలం సంజీవరెడ్డిలు, పుట్టారని, గల్లీ నుండి ఢిల్లీ వరకు పేరు మోసిన గడ్డ, ఉద్యమాల పురిటిగడ్డ శింగనమల మండలమని కొనియాడారు. నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించే సమయంలో లోకేష్ పాదయాత్రలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని చెప్పి నేడు స్మార్ట్ మీటర్లను పేదల ఇళ్లకు బిగిస్తూ పేదలపై పెను భారం మోపుతున్నారన్నారు. ఎన్నికల ముందు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామని అనేక వాగ్దానాలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తోందన్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని, గద్దెనెక్కిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా అరకొరగా అమలు చేసి, ప్రజలను నిరాశలకు గురిచేస్తోందన్నారు.కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆర్,ఎస్,ఎస్, కనుసన్నల్లో పనిచేస్తూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాల్లో కులాలు, మతాలు, భాషల, వర్గ, వర్ణాల మధ్య చిచ్చు పెడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు, రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు దేశానికి వెన్నెముక వంటి వాడని ప్రగల్బాలు పలుకుతూ, రైతులపై నల్ల చట్టాలు తెచ్చి రైతులను అణగదొక్కాలని ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి కరువు పరిస్థితిలో వర్షాలు కురవక పంటలు పండక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండి






పంటలు మాడుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకునేది పోయి ముందస్తు ప్రణాళికలు లేకుండా రైతులను నట్టేట ముంచుతున్నాయన్నారు,జిల్లా సహాయ కార్యదర్శులు పాల్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జునలు మాట్లాడు తూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టినప్పటి నుండి అభివృద్ధికి ఏమాత్రం నోచుకోక ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు గుప్పించి, అమలకు నోచుకోలేదన్నారు. ధరలకు రెక్కలొచ్చి ఆకాశాన్ని అంటుతు న్నాయని, ప్రజలపై పోయిన ప్రారంభమై ధరలను ఏమాత్రం నియంత్రించలేకపోతోందన్నారు. భారతదేశంలో అనేక కులాలు మతాలు తెగలు, భాషలు కలిసి అన్నదమ్ముల ఉన్నాయని, బిజెపి ప్రభుత్వం వీరి మధ్య చిచ్చు పెడుతోందన్నారు. మణిపూర్ లో మహిళలపై అఘైత్యాలు పెరిగిపోతున్నాయని వాటిని నియంత్రించటలో కేంద్రం వైఫల్యం చెందిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. ఈవీఎంలు పారదర్శకంగా లేనందున, ప్రజలుఈవీఎంలు వద్దు బ్యాలెట్ ముద్దంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించి ఒక్కో ఇంటికి ఐదు లక్షలు మంజూరు చేసి ఇనుము,ఇసుక, ఇటుక, ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోందని, ప్రభుత్వం ప్రతి ఏటా ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు ప్రతినెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని,



మహిళలకుఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, చెప్పిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కూటమిప్రభుత్వము సుపరిపాలన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ పేరుతో పిల్లల దగ్గరకు వచ్చి ప్రచారం చేస్తున్నారని, వీళ్ల దగ్గరకు వచ్చినప్పుడు నాయకులను నిలదీయాలన్నారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ మాటలు మాయల ఫకీర్ పోషణ పోషిస్తున్నాడన్నారు. కూలి చేసుకునే కుటుంబాల నుండి దేశ సరిహద్దుల్లోకి వెళ్ళిన జవాన్లు దేశాన్ని కాపాడుతున్నారని వారికి సరైన అధికారాలు ఇవ్వలే కపోతున్నారని, అందువల్ల అనేకమంది జవాన్లు మూష్కరుల ధాటికి ప్రాణత్యాగం చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ బడాభూస్వాములకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు.అనంతరం నియోజకవర్గం కమిటీని ఎన్నుకున్నారు.నియోజకవర్గ కార్యదర్శిగా టి, నారాయణస్వామి, సహాయ కార్యదర్శులుగా, చిన్నప్ప యాదవ్ మర్రి స్వామి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాప్తాడు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిరమేష్ , సిపిఐ శింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య, నార్పల మండల కార్యదర్శి గంగాధర్, బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి బండి రామకృష్ణ, గార్లదిన్నె మండల కార్యదర్శి రాముడు, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనాథ్ చౌదరి,అనంద్, చేతి వృత్తిదారుల జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు మర్రి స్వామి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, సీపీఐ మండలసహయకార్యదర్శి చేనేత మధు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముని స్వామి, చికెన్ భాష, ఆనంద్, లలితమ్మ, బండి వెంకటరాముడు, రామ సుబ్బారెడ్డి, శివారెడ్డి, లక్ష్మీదేవి, కరుణ, గంగాధర్,చేపల రామంజి, పెద్దిరాజు, రసూల్,కర్ణా,బండి వెంకటరాముడు తిరుపతయ్య ,శ్రీనివాసులు, రామక్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి...

**డిఆర్ఓ మలోలా**

**అనంతపురం,** :పంచాయితీ మరియు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టివారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మలోలా సంబంధిత శాఖఅధికారులనుఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని డిఆర్ఓ నిర్వహించిపలుఆదేశాలుసూచనలు జారీ చేశారు.ఈ సందర్భం గా డి ఆర్ ఓ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువు లు, నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమ ణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్



కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగావెళ్లేందుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగిం చారు, తదితరఅంశాలకుసంబంధించి ఈ సందర్భంగా సమీక్షిం చారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధిం చాలని జిల్లా రెవెన్యూ అధికారితెలిపారు.ఆక్రమణలను గుర్తించి వాటిని వారంలోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలోఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ముర్రిపాలే బిడ్డకు మొదటి టీకా....

**సూపర్వైజర్ విష్ణువర్ధిని..**

**గార్లదిన్నె :**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సింగనమల ఆధ్వర్యంలో గార్లదిన్నె మండలం కల్లూరు సెక్టార్ నందు సూపర్వైజర్ విష్ణువర్ధని ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు . అందులో భాగంగా గ్రామంలోని పలు అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ విష్ణువర్ధిని మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగష్టు 1 వ తేది నుండి 7వతేదీ వరకు పి సి డి ఎస్ జరుపుకుంటారు అని, బిడ్డకు తల్లిపాలు ఇవ్వటం వల్ల సరైన పోషకాలు అంది ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, సరైన పోషకాహారం అందుతుందని, సులువుగా జీర్ణం అయి,బ్రెయిన్ డెవలప్ మెంట్,అలర్జీ ప్రమాదాలు తగ్గి, రోగనిరోధక వ్యవస్థ మెరుగవుతుందని, కావున ప్రతి ఒక్క తల్లి తమ బిడ్డకు తల్లిపాల



ఆవశ్యకతను గుర్తించి తమ బిడ్డల ఎదుగుదలకి చక్కని ఆరోగ్యం కోసం తల్లిపాలను అందించాలని తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను




తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, గర్భవ తులు, బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సీజన్‌లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?

వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్‌లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వికారం, జీర్ణ సమస్యలకు..అల్లం టీని తాగడం వల్ల వికారం,వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతా యి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ వికారంగా ఉంటుంది. వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. వారు కూడా అల్లం టీని తాగవచ్చు. అల్లం టీని తాగడం వల్ల వికారంకు కారణం అయ్యే రసాయనాల ప్రభావం తగ్గుతుంది. దీంతో ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం టీని తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహార నాళం, జీర్ణాశయం, పేగుల్లో ఆహారం సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి .సీజనల్ వ్యాధులకు..అల్లం టీని సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కండరాల నొప్పులు ఉన్నవారికి ఉపశమనం లభిస్తుంది. అల్లం టీలో నొప్పి ని తగ్గించే గుణాలు ఉంటాయి.దీని వల్ల నొప్పులు,వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. స్త్రీలు రుతు సమయంలో ఈ టీని తాగితే నొప్పుల నుంచి బయట పడవచ్చు.అధిక రక్తస్రావం, తల నొప్పి వంటి సమస్యలు సైతం తగ్గిపోతాయి. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడంతోపాటు యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్,యాంటీ ఫంగల్ గుణాలు ఉంటా యి. అందువల్ల అల్లం టీని తాగితే సీజనల్ వ్యాధులు అయిన దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది.గొంతులో గరగర, గొంతు నొప్పి తగ్గిపోతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతా యి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.గుండె ఆరోగ్యానికి. .అల్లం టీని కనీసం రోజుకు ఒకసారి తాగినా చాలు, శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుందని,దీంతో బీపీ,కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉం టాయని, గుండె ఆరోగ్యం మెరుగు పడుతుం దని, గుండె పోటు రాకుండా చూసుకోవచ్చని అధ్యయనాల్లో తేలింది.

# ధర్మాజీ గూడెంలో ఓ మహిళ వద్ద మద్యం బాటిల్లు స్వాధీనం



**ఏలూరు జిల్లా :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి లింగపాలెం మండలం ధర్మాజిగూడెం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , చిన్నం నాగమణి వద్ద నుండి 180. ఎంఎల్ పరిమాణము గల (10) డ్యూటీ పెయిడ్ మద్యం బాటిల్స్ లను స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!అలాగే ఈ రోజు చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న నాయుడు సత్యవతి అను మహిళ ను చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 ఎన్ ఎస్ ఎస్చట్టం ప్రకారం హాజరు పరచి , నమోదు చేసిన బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లఘన కు గాను రూ.10,000/- జరిమానా విధించిన రొక్కమును సదరు మహిళ ఈ రోజు చలానా రూపములో ప్రమభుత్వమునకు చెల్లించడమైనది

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు



చేనేత, భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఒక ప్రాచీనమైన కుటీర పరిశ్రమ. పద్మశాలీ, దేవాంగ, తొగట, పట్టుశాలి, స్వకులసాలి, కైకాల, కుర్ణి, కరికాల భక్తులు, నీలకంఠ, నెస్సి, కురిమిచెట్టి, కత్రి, సెంగుందం వంటి అనేక కులాలకు ఇది వృత్తిగా మారింది. దీనికి అనుబంధంగా పడుగు (వార్పు) మరియు పేక (అడ్డ దారాలు) కలిపే విధానాన్ని 'నేత'గా పిలుస్తారు. చేతితో నేసే ప్రక్రియే "చేనేత".. నేటి కాలంలో మగ్గాల నుంచి మొదలుకొని ఆటోమేటిక్ మిషన్లు ఇన ఇంగ్లీష్, రేపర్, ఎయిర్ జట్ల వరకు కూడా అనేక రకాల మరమగ్గాలు మనం చూస్తూనే ఉన్నాం. మగమైనా మర మగ్గమైనా నేత కార్మికుల యొక్క చేయి పడనిదే వస్తాను రూపకల్పన కాదు. నిర్విరామంగా ఏకధాటిగా గంటల తరబడి ప్రత్యేక శ్రద్ధతో నేతను పరిశీలించడం, శ్రమించడం, అత్యంత శబ్దాలను భరించడం, శరీరంలోని కండ్లు, చేతులు, కాళ్లు, చెవులతో పాటు ముక్కు ద్వారా నేత సమయంలో ఉన్ని గొంతులోకి వెళ్లడం. ఇవన్నీ నేత కార్మికులు భరిస్తేనే వస్త్రాలు ఆకృతిగా దాల్చుతాయి. జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 7న నిర్వహిస్తారు. ఈ రోజు, 1905లో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన సందర్భంగా గుర్తుగా జరుపుకుంటారు. ఈ ఉద్యమం భారతీయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించి, బ్రిటిష్ పాలనను వ్యతిరేకించిన ప్రజాగళాన్ని ప్రేరేపించింది. చేనేత పరిశ్రమ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది చేతివృత్తులవారికి ఉపాధి కల్పిస్తోంది.ఈ రోజు సందర్భంగా, చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలు, ప్రచారాలు నిర్వహించబడతాయి. పర్యావరణ అనుకూలమైన జీవనశైలి కోసం చేనేత అనేది ఉత్తమ ప్రత్యామ్నాయం. పవర్‌లూమ్స్‌తో తయారైన వస్త్రాలకన్నా చేనేత మరింత స్థిరమైన మరియు ప్రకృతి-స్నేహమైనదిగా నిలుస్తోంది.భారతదేశంలో చేనేత నేయడం పూర్వకాలం నుంచే కొనసాగుతోంది. పత్తి, పట్టు, ఉన్ని వంటి పదార్థాలతో సహజ వర్ణద్రవ్యాల ద్వారా చేనేత బట్టలకు అందం పెంచారు. చేనేత కార్మికులు తరం తరం తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. ఈ పరిశ్రమలో చీరలు, పంచెలు, దుప్పట్లు, శాలువాలు, కండువాలు, గృహ వస్త్రాలు మొదలైన అనేక ఉత్పత్తులు తయారవుతుంటాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చేనేత పునరుజ్జీవన పథకంతెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల ప్రాంతం చేనేతకు కేంద్రబిందువుగా నిలిచింది. ప్రభుత్వ ప్రోత్సాహంతో అక్కడి కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన "చీరలు తయారు చేయించే పథకం" నిజంగా ఆదర్శమైంది. ఈ పథకంతో ముందుగా వలస వెళ్లిన నేత కార్మికులు మళ్లీ తమ స్వగ్రామాలకు చేరుకొని మగ్గాలపై పునర్నిర్మాణం జరుపుకుంటున్నారు. గతంలో గుడ్డల తయారీలో లాభాలు తక్కువగా ఉండగా, ఈ పథకం ద్వారా స్థిరమైన ఆదాయం కలిగింది. ప్రభుత్వం చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగు నింపింది.ఈ పథకం ద్వారా వందలాది కుటుంబాల ఆకలి తీరింది, ఆకాంక్షలకు అర్థం వచ్చింది. ఆదాయాన్ని మెరుగుపరచడమే కాదు, రాష్ట్ర సంక్షేమంలో చేనేత పాత్రను గుర్తించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంది. ఇటువంటి ఆలోచనాత్మక కార్యక్రమాల ద్వారా దేశ ప్రగతికి వెన్నెముకగా నిలిచిన నేత కార్మికులకు భరోసా కల్పించడం గొప్ప విషయం.భారత చేనేత ఉత్పత్తుల్లో ఒడిసా ఇక్కత్, ఆంధ్రప్రదేశ్ కలంకారి, గుజరాత్ పనులు విశేష ఆదరణ పొందుతున్నాయి. చేనేత ఉత్పత్తుల విక్రయానికి సరైన మార్కెట్, ఆర్థిక ప్రోత్సాహం అవసరం. ఇది ప్రభుత్వాల కనీస బాధ్యతగా మారాలి. చేనేత నూలు మిల్లుల్లో ఒడికినదిగా కాకుండా, మానవ శ్రమతో తయారైన విలువైన సంపదగా చూడాలి.ప్రజలంతా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఈ పరిశ్రమ మనుగడను నిలబెట్టాలి. చేనేత వస్త్రాల హుందాతనాన్ని గుర్తించి, వాటిని గౌరవంగా ధరించాలి. అది దేశానికి మనం అందించే చిన్న కానుకగా మారుతుంది.-డా. చిటికెన కిరణ్ కుమార్దప్రముఖ రచయిత,సభ్యులు, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరం సెల్: 9490841284

# వంకాయలను తరచూ తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..!

మనకు అందుబాటులో ఉండే అనేక రకాల కూరగాయల్లో వంకాయలు కూడా ఒకటి. వంకా యలతో ఏ కూర చేసినా చాలా రుచిగా ఉంటుంది. వంకాయల్లో మనకు పలు రకాల కాయలు అందుబాటులో ఉన్నాయి. సాంకేతికంగా చెప్పాలంటే వంకాయలు పండ్ల జాబితాకు చెందు తాయి. కానీ వీటిని మనం కూరగాయల్లా ఉపయోగిస్తున్నాం. అయితే వంకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతు న్నారు. వంకాయలను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.వంకాయల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల సాంద్రతను పెంచు తుంది.ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తుంది.రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. పిండి పదార్థాలను సరిగ్గా జీర్ణం చేసేందుకు పనిచేస్తుంది.కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను నియంత్రణ లో ఉంచుతుంది.నాడీ మండల వ్యవస్థకు..వంకాయల్లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుం ది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. గర్భంతో ఉన్న మహిళలకు ఈ పోషక పదార్థం ఎంతగానో మేలు చేస్తుంది.పుట్టబోయే పిల్లల్లో లోపాలు రాకుండా ఉంటాయి. వంకా యల్లో పొటాషియం అధికంగా ఉంటుంది.ఇది ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది.శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది.దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది.బీపీ నియంత్రణలో ఉంటుంది.నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యం గా ఉంటుంది.కండరాల పనితీరు మెరుగు పడుతుంది వంకాయల్లో విటమిన్లు కె, సి అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.చర్మ సంరక్షణకు.. వంకా యల్లో ఆంథో సయనిన్స్ ఉంటాయి.అందుకనే ఈ కాయలు పర్పుల్ రంగులో ఉంటాయి. నాసు నిన్ అనే సమ్మేళనం కూడా వీటిల్లో ఉంటుంది. వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణజాలం డ్యామేజ్ అవకుండా రక్షిస్తాయి.ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.దీని వల్ల చర్మ కణ జాలం సురక్షితంగా ఉంటుంది.చర్మంపై ఉండే ముడతలు తగ్గుతాయి. యవ్వ నంగా కనిపిస్తారు .గుండెపోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

## అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి



**మదనపల్లి** :మదనపల్లి రూరల్ మండలంలోని రామిరెడ్డి గారి పల్లి లోభాజపా మండల అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపీ అధ్యక్షులు సాయి లోకేష్ జనసేన నాయకులు రాందాస్ చౌదరి మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం శ్రీమతి దారం అనిత బిజెపి అన్నమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ ఎల్లంపల్లి ప్రశాంత్ నరేంద్రకుమార్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి మరియు బిజెపి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చింతలపూడి సిడిపిఓగా టి సత్యవతి



**ఏలూరు జిల్లా స్టాఫ్** :చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గా టీ.సత్యవతి ఈ నెల నాలుగవ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టారు వీరు కాకినాడ జిల్లా జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి ప్రమోషన్ మీద చింతల పూడి ఐసిడిఎస్ పిఓగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్క అంగ న్వాడి సిబ్బంది తన పనిని సక్రమంగా చేసుకుంటూ తప్పుదారులు పట్టకుండా నిస్వార్ధంగా పనిచేయాలని అలా చేయని సిబ్బందిపై కట్టను చర్యలు తీసుకుంటామని తెలిపారునా వృత్తి రీత్యా సక్రమంగా చేసుకుంటారని తెలిపారు

## బిజెపి చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు గా దండు కిషోర్ కుమార్

**-జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తానంటూ దండు వెల్లడి**
**- దండు కిషోర్ కుమార్ కు వెల్లువెత్తిన అభినందనలు**





**చిన్నగొట్టిగల్లు**:భారత జనతా పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులుగా దండు కిషోర్ కుమార్ ఎన్నికయ్యారు. బుధవారం తిరుపతి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దండు కిషోర్ కుమార్ ను చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు గా ఎన్నుకున్నట్లుగా ఉత్తర్వుల ద్వారా ప్రకటించారు. ఈ సందర్భంగా దండు కిషోర్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు, అధిష్టానం తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తూ,చిన్నగొట్టిగల్లు మండలంలో క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తానని వెల్లడించారు. అనంతరం బిజెపి యువజన రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాయల్,జిల్లా కార్యదర్శి నరేష్ లు మండలంలో సహచర బంధుమిత్రులు పార్టీ కార్యకర్తలు స్నేహితులు అభిమానులు దండు కిషోర్ కుమార్ కు తమ అభినందనలు తెలియజేశారు. ఫోటో రైట్ అప్ బిజెపి చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడిగా దండు కిషోర్ కుమార్

## ఎర్రంపల్లి మరియు ఎర్రగుంటపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ఏలూరు జిల్లా స్టాఫ్** :చింతలపూడి మండలంలోని ఎర్రంపల్లి తిమ్మిరెడ్డి పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వైఎస్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వరి చేయించుకోవాలని ప్రతి ఒక్క కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలని రైతులు అన్నదాత సుఖీభవ డబ్బులు పడకుండా ఉంటే వారు గ్రీవెన్స్ లో పెట్టుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కోటగిరి మురళీకృష్ణ. ఉద్యానవన శాఖ అధికారి పాల్గొనా రు.

## కలరాన్నగూడెం మటన్ గూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ఏలూరు జిల్లా స్టాఫ్** :కలరాయ నగూడెం మరియు మటన్ గూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్య క్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పంటల బీమా పథకం అయిన ప్రతి వరి రైతు భీమా చేయించుకోవాలని దీనికి ప్రమేయం ఎకరాకు 800 రూపాయలు చేసే పంటలు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు రైతులు పంటలకు అతిగా ఎరువులు వేయకుండా వాటి స్థానం సులభంగా వేయుటకు మరియు తక్కువ ధరలో లభించే పంచాయతీ మెంబర్ ముసునూరు రాంబాబు. నందిగం శ్రీధర్. మండలపు సుబ్బారావు ఆర్ వి ఎస్ కే ఇంచార్జ్ తా యుషా సిద్దిక. మఠం గూడెం అరెస్టు ఇంచార్జ్ మానస పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

**గురువారం (నేటి) నుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం**
**8, శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం**





**కరీంనగర్:** కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురు వారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచా మృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచా మృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం -వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు.వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగు నీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు,వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహంపొందగలరనిఆలయనిర్వాహకులు కోరారు

## ఈనెల 9,10న చలో హుజురాబాద్ కు వందలాదిగా తరలిరండీ

**తహాపుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేయండి**
**గ్రామీణ ప్రాంత ముస్లింల ఈమాన్ విశ్వాసాన్ని కాపాడే యజ్ఞంలో మీరూ బాగస్వామ్యులు కండి**
**ముస్లిం సమాజానికి ముఫ్తి ఖియాస్ మొయియుద్దీన్ పిలుపు**



**కరీంనగర్, ఆగస్టు 06:-**ప్రస్తుత పరిస్థితుల్లో ఖాధియాని, షకిలియత్ వంటి మొదలగు వర్గాల నుంచి ముస్లిం సమాజాన్ని మేలుకొలుపి, వారి బారి నుండి ముస్లింలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఉమ్మతే మహమ్మదీయా (మహమ్మద్ ప్రవక్త సల్లం అనుచరులపై) ఉందని మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని 18వ డివిజన్ షేఖాన్ నగర్ మజీద్ లో నిర్వహించిన "ఇస్ దౌర్ మే ఫిత్నోసే అప్నే ఈమాన్ కో కైసే బచాయే" అనే అంశంపై ఈనెల 9, 10వ తేదీల్లో (శనివారం, ఆదివారం) హుజురాబాద్ జామియా మస్జిద్ లో నిర్వహించబోతున్న ఆధ్యాత్మిక సదస్సును పెద్దఎత్తున విజయవంతం చేయాలని కోరారు. శనివారం సాయంత్రం 5గంటల నుంచి మొదలై ఆదివారం సాయంత్రం 5గంటల వరకు ఈసదస్సు ముగుస్తుందన్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్తను చిట్ట చివరి ప్రవక్తగా అంగీకరించకుంటే ముస్లిం కాలేదని, విశ్వాసం ఈమాన్ నుండి బహిష్కృతులు అవుతారని చెప్పారు. ఇజ్రాయిల్, ఆంగ్లేయుల కనుసన్నల్లో భారత దేశంలో ఖాధియానియత్, షకీలీయత్, గోహర్ షాహీ, ఇంజనీర్ అలీ మీర్జా వంటి మోసగాళ్లు సోషల్ మీడియాలో ఇస్లాం ముసుగులో కార్యకలాపాలను కొనసాగిస్తూ, ముస్లింల ముసుగులో, వేషధారణలతో అమాయక ముస్లింలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం యువత ఇస్లాం గురించి పూర్తి స్థాయిలో తెలియకుండా ఖాధియాని, షకిలియత్ వర్గాలు ముస్లిం గురువులు, పండితులని నమ్మి, వారిబారిన పడి, ఇస్లాం, ఈమాన్ నుండి తమంతట తాము బహిష్కృతులు అవుతున్నారని, ఇంత పెద్ద ఘటన ఇది వీరికి తెలియకుండానే జరిగిపోతుందన్నారు. ఖాధియాని, షకిలియత్ వర్గాలను స్వీకరించి, వారు చెప్పిన బాటలో నడుస్తూ జీవితం గడిపి, ఒకవేళ మరణిస్తే కాఫీర్ గానే పరిగణించబడుతారని, ఖయామత్ ప్రళయదినం రోజు లేపబడుతారని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ముస్లింలను చేరదీసి, వారి ఈమాన్ విశ్వాసాన్ని కాపాడేందుకు మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు నిర్వహిస్తున్న ఈసదస్సులో ప్రతి ఒక్కరూ తమ విధిగా, బాధ్యతతో పాలుపంచుకొని, తోడ్పాటునందించాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అలుపెరుగకుండా గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింల,ఈమాన్, విశ్వాసాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమాయక గ్రామీణ ముస్లింలను ఇస్లాం నుండి మరలి పోకుండా కాపాడే కార్యక్రమంలో మహమ్మద్ ప్రవక్త అనుచరులుగా మనసా,వాచా, ఖర్మనా పాల్గొని సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈసదస్సుకు ఉమ్మడి జిల్లా నుండి గ్రామీణ ప్రాంతాల ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ హిష్మి, కలిమ్ షరీఫ్, రాఫె, తౌహీద్, ముఖరం, అబ్దుల్ మన్నాన్, ముఫ్తి అబూ తలహా, మౌల్వి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండలి సమావేశంలో నాయి బ్రాహ్మలకు 2 యూనిట్లు ఉచిత విద్యుత్ పై హర్షం వ్యక్తం చేశారు



**ఏలూరు జిల్లా స్టాఫ్** :మంత్రి మండలి సమావేశం లో నాయీ బ్రాహ్మణలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్తు పై హర్షం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు మరియు టీటీడీ పాలక మండలి సభ్యులు వైద్యం శాంతారామ్ ఈరోజు జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు 150యూనిట్ల నుండి 200 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వటానికి ఆమోదం తెలియజేయడం జరిగినది ప్రతిపక్షం లో ఉన్నప్పుడు మన నాయీ బ్రాహ్మణ ముద్దు బిడ్డా వైద్యం శాంతారామ్ తో పాటు మన రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు, మరియు వివిధ హోదాలో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ నాయకులు కృషి తో మనం ఈరోజు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సాధించుకున్నాం రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సోదరులు అందరూ కూడా వినియోగిం చవలసిందిగా కోరుతున్నాము కూటమి ప్రభుత్వం కి కృతజ్ఞతలతో.ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి, గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ విద్యుత్ శాఖ మంత్రులు శ్రీ గొట్టిపాటి రవి కుమార్కి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ కి రాష్ట్ర నాయి బ్రాహ్మణులు తరఫున కృతజ్ఞతలు తెలుపుతు న్నాం.వైద్యం శాంతారామ్ టీటీడీ పాలకమండలి సభ్యులురాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర, జిల్లాకన్వీనర్లు, నియోజకవర్గ సభ్యులు, మరియు రాష్ట్ర నాయీ బ్రాహ్మణ తెలుగుదేశం పార్టీ నాయకులు

## ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నెట్‌వర్క్ టవర్‌ను వెంటనే తొలగించాలి

**ఆదోని** :అనంతరం DSF, PDSO, RPSF విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి PDSO రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ DSF జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ RPSF జిల్లా అధ్య క్షుడు బాలు మాట్లాడుతూ.....విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.కాలేజ్ మైదానంలో టవర్ ఉండటం వల్ల విద్యా వాతావరణం ప్రభావితం అవుతోందని వారు తెలిపారు.ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ఈ విషయం పైన చొరవ చూపి వెంటనే స్పందిం చాల్సినటువంటి విషయం తక్షణమే టవర్‌ను తొలగించాలని, వారు హెచ్చరిం చారు.ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన నెట్వర్క్ టవర్‌ను తక్షణం తొలగించాలని డీ.ఎస్.ఎఫ్, పీ.డీ.ఎస్.ఓ, ఆర్.పీ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఒకవేళ ఆ టవర్ ను తొలగించ లేకపోతే విద్యార్థులు అందరినీ సమీకరించి రానున్న రోజుల్లో బందుకు పిలుపునిస్తామని విద్యార్థి సంఘాలుగా ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ కు హెచ్చరిస్తున్నాము వేలాది మంది విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని రేడియేషన్ సంబంధించి విద్యార్థులు అనారోగ్యాలకు ఇబ్బంది పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏదైతే టవర్ కట్టినారు తక్షణమే తొలగించాలని ప్రత్యేకంగా మరొకసారి డిమాండ్ చేస్తున్నాము.... ఈ



కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు షకీల్ వినీల్ రాజ్ కుమార్ నవీన్ వినోద్ మురళి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాలలో హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కరీంనగర్,** రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాలలో హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వాకిటి శ్రీహరి, కొండ సురేఖ ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, సీతక్క ,వివేక్ వెంకట్ స్వామి,అడ్లూరి లక్ష్మణ్ ,70 మందికి పైగా ఎంపీలు, 50 మందికిపైగా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు, వేల సంఖ్యలో నాయకులు, అన్ని వర్గాల నాయకులు పాల్గొన్నారు.వన్ వాయిస్... వన్ విజన్... యునైటెడ్ బీసీ నినాదంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ మహా ధర్నా ఢిల్లీ నుంచి పీసీసీ రాష్ట్ర




కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ సభా స్థలికి భారీగా



తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బీసీ సంఘాలు నేతలు

గురువారం, ఆగస్టు 07, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## భారతీయ భీమ్ సేన సంఘం ఆధ్వర్యంలో నార్పల మండలం ఎస్ ఐ సాగర్ ను కలిసిన బారతీయ బీమ్ సేన సంఘం నాయకులు



**నార్పల ఆగస్టు 6..8..2025 :** మర్యాదపూర్వకంగా కలిసి దాదాపు రెండు సంవత్సరాలు నార్పల మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ ఎలాంటి పక్షపాతం లేకుండా డ్యూటీ చేస్తున్నందుకు ఎస్ఐ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అలాగే పూలమాలవేసి శాలువాతో తస్కరిం చి అభినందనలు తెలుపుతూ తర్వాత మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు ఎస్సై తో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుపేద ప్రజలు పలు సమస్యల పైన పోలీస్ స్టేషన్ కి వస్తే న్యాయం చేయాలని అలాగే మరి ముఖ్యంగా మండల వ్యాప్తంగా స్త్రీ సమస్యలపై ప్రత్యేక యాప్ ఏర్పాటు చేయాలని మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాల్లో చట్టాల పైన అవగాహన కార్యక్రమాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ భీమ్ సేన కార్యకర్తలు ఇబ్రహీం రహీం లత శివలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు

## జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పటల్లో గోగులకు ఏ సమస్య వచ్చిన వెంటనే నాకు కంప్లీట్ చేయండి... ఎమ్మెల్యే రోషన్ కుమార్.






**ఏలూరు జిల్లా ప్రతినిధి6:** జంగారెడ్డిగూడెం పట్టణం లో ఏరియా హాస్పిట ల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పిటల్ సూపర్నెంట్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి గత నెల కాలంలో చేయవలసిన పనులు ఎంతవరకు జరిగాయి ,అలాగే వచ్చే నెల రోజులు ఏం చేయాలి అనేటు వంటి విషయాలపైన చర్చలు జరిపి కార్యాచరణ రూపొందించారు, ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కూటమి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, కమిటీ సమావేశానికి హాజరవటానికి ముందు హాస్పిటల్ కి వివిధ సమస్య లతో హాస్పిటల్ కి వచ్చినటువంటి వారిని ఇక్కడ ట్రీట్మెంట్ అంతా బాగానే జరుగుతుందా ? ఎలాంటి సమస్య ఉన్నా,తన వద్దకు నేరుగా వచ్చి కంప్లైంట్ చేయవచ్చునని చెప్పి తెలియజేశారు.

## అల్లూరి: గవర్నమెంట్ ప్రైమేరీ పాఠశాలలో M E O తనిఖీ



**అల్లూరి జిల్లా :** అడ్డతీగల మండలం ఎల్లవరం పంచాయతీ నాయుడు పాకల గ్రామంలో గవర్నమెంట్ ప్రైమరీ పాఠశాలలో, పిల్లల విద్యా బోధన, ప్రతిరోజు తినే ఆహారం కోసం అనే విషయంపై, అలాగే ఆ యొక్క పాఠశాల,ఆయా,టైం టేబుల్ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు భోజనం ఎలా పెడుతున్నారు అనే విషయంపై అలాగే పాఠశాలలో ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా బోధిస్తున్నాడు అనే అంశంపై వివరణ ఇసూ MEO శ్రీనివాస్ పాఠశాలకు వచ్చి పరిశీలించడం జరిగినది.

## అడ్డతీగల MEO -1గా కె, రమేష్



**అల్లూరి జిల్లా :** అడ్డతీగల MEO -1గా ( ఎఫ్ ఎ సి) మంగళవారం బాధ్యతలు స్వీకరించారు ఎం ఈ ఓ -2 పి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎం ఎర్సీ సిబ్బంది నూతన ఎంఈఓ కి రమేష్ ని స్వాగతం పలికే సత్కరించారు. మండలంలోని అన్ని పాఠశాల లో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యా కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా చూడటంతో పాటు మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు వసతులు మెరుగుపరచడానికి తగిన కృషి చేస్తానని ఎంఈఓ చెప్పారు.

## పకృతి వ్యవసాయం వల్ల రైతులకు లాభాలు



**చింతలపూడి** మండలంలోని చింతల పూడి మార్కెట్ యాడ్ ఆవరణలో పకృతి వ్యవసాయం పై గ్రామ వ్యవసాయ పకృతి సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఏలూరు డి పి డి హుస్సేన్ ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయ ంతో పండించిన పంటలు ప్రజలు వాడాలని అప్పుడే ఆర్థికంగా ఉంటారని అన్నారు ప్రకృతి వ్యవసాయం తో పండించిన పంటలు రైతులు ఎక్కువ శాతం పంటలు పండించే దిశగా గ్రామాల్లో ముందుకు వస్తున్నారని అన్నారు మా సిబ్బంది గ్రామ గ్రామా న ఉన్నారని వారు రైతులకు ప్రకృతి వ్యవసాయం పై ఆహ్వాన కనిపిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు ఎరువులు సమయానికి అందించాలి అన్ని జేడీఏ కి వినతి పత్రం అందించిన ఎస్కే గిరి



**కర్నూలు :** కర్నూల్ వ్యవసాయం కార్యలయం లో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మీ గార్కి వినతి పత్రం ఇచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ హొళగుంద మండలం రైతులకు యూరియా అండలేక ఇబ్బంది పడుతున్నారు గ్రామం లో ఒక్క లారీ వస్తుంది కొంతమంది రైతులకు సరిపోతున్నాయి మిగతా రైతులు యూరియా అందలేక రైతు భరోసా కేంద్రం చుట్టూ తిరుగుతున్నారు బయట కొనాలంటే అధిక రేట్లు విక్రయఇస్తున్నారు రైతు భరోసా కేంద్రం దగ్గర యూరియా కోసం రైతులు లైన్లో నిలబడి ప్రతి రోజు అందలేక వెనుకపోతున్నారు కావున రైతులు సరిపోడ్ యూరియా అందిచలని కోరారు వ్యవసాయ అధికారి వరలక్ష్మి గారు వెంటనే యూరియా పంపిస్తా అన్నారు

# నేతన్న చేనేత హస్త నైపుణ్యానికి సలాం

**(07 ఆగష్టు “జాతీయ చేనేత దినోత్సవం” సందర్భంగా)**

మానవుడి కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ అని మనకు తెలుసు. వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత హస్తకళలకు గుర్తింపు ఉన్నది. పుట్టిన నాటి నుండి గిట్టే వరకు మన శరీరం మీద వస్త్రాలు తప్పనిసరి. మనం ధరించే వస్త్రాలు మన మానసిక, శారీరక, ఆర్థిక, సామాజిక, వ్యక్తిత్వ గుణాల స్థాయిని రుజువు చేస్తాయి. పంచె కట్టులో పురుషులు, చీర కట్టులో స్త్రీలు అందంగా, హుందాగా, ఆకర్షణీయంగా, సాంప్రదాయం ఉట్టిపడే విధంగా కనుపిస్తారు. నేతన్న చేతుల్లో మాయాజాలం ఫలితంగా సప్తవర్ణ సింగిడి రంగులు వస్త్రాలకు అందాల విందులు ఆరబోస్తాయి. నేతన్న సృజన, దారం పోగును నాట్యం చేయించగల హస్తకళా నైపుణ్యం సదా అభినందనీయం. నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడానికి సంకేతంగా గాంధీ గారు నూలు వడికే రాట్నం ముందు కూర్చొని ప్రచారం చేయడం చూసాం. నాటి చేనేత వస్త్రాల నుంచి నేటి ఆధునిక సాంకేతిక యంత్రాల వినియోగం వరకు వస్త్ర పరిశ్రమ ఊహించనంతగా అభివృద్ధి చెందడం చూస్తున్నాం. సిరిసిల్ల నేతన్న వస్త్రాలు, మంగళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగధగలు, కోట చీరల కమనీయాలు కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు నేటికీ మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తూనే ఉన్నాయి.

**11వ జాతీయ చేనేత దినోత్సవం-2025:**

అనాదిగా గ్రామీణ ప్రజానీకానికి జీవనోపాధిని కల్పిస్తున్నది. ఒక దారపు పోగు భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదకు నిదర్శనంగా నిలుస్తున్నది. దేశ సామాజిక-ఆర్థిక సుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇస్తున్నది. స్వతంత్ర భారతంలో చేనేత హస్తకళల ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, నేతన్నల సమస్యలకు పరిష్కారాలను వెతకడం, మన చేనేతకు అంతర్జాతీయ గుర్తింపుకు ప్రయత్నాలు చేయడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 2015 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం చొరవతో ప్రతి ఏట 07 ఆగష్టున “జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హాండ్లూమ్ డే)” పాటించడం జరుగుతున్నది. 07 ఆగష్టు 1905న బెంగాల్ విభజనలను చేసిన బ్రిటీష్ నిర్ణయానికి వ్యతిరేకంగా కలకత్తాలో మొదలైన “స్వదేశీ ఉద్యమం” ప్రారంభానికి గుర్తుగా ఈ దినోత్సవం 07 ఆగష్టున నిర్వహించుకోవడం ముదావహం. నేడు మన చేనేత హస్తకళల పరిశ్రమతో పాటు దాని అనుబంధ రంగాల్లో దాదాపు 70 శాతం మంది మహిళలు శ్రమ చేయడం జరుగుతున్నది. భారత చేనేత పరిశ్రమపై 32 లక్షల కుటుంబాలు ఆధారపడడంతో పాటు 4.33 మిలియన్ల ఉద్యోగ ఉపాధులు కల్పించడం కొనసాగుతున్నది. నేతన్నల ఆదాయాన్ని మెరుగు పరచడంతో పాటు వారిని శక్తివంతులుగా మార్చడానికి వేదికగా ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది.

**చేనేత పరిశ్రమలో 70 శాతం మహిళలు:**

దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు చెందిన 125 చేనేత సంస్థలు, 1,246 చేనేత క్లస్టర్లు నేటి జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుతుంటున్నాయి. ఆంధ్రలో 98, తెలంగాణలో 34 క్లస్టర్లు ఉన్నాయి. ప్రపంచ వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల్లో 6.9 శాతం భారతదేశమా ఉత్పత్తి చేస్తున్నది. చైనా మాత్రం 52 శాతానికి పైగా సదవస్త్ర మార్కెట్‌ను కైవసం చేసుకున్నది. చేనేత వస్త్రాల ఉత్పత్తుల్లో 95 శాతం భారతదేశమా అందిస్తున్నది. మన దేశ ఆచారాలు, వారసత్వాలను బట్టి నేతన్న చూపిస్తున్న హస్తకళా నైపుణ్యాల ప్రదర్శన వల్ల చేనేత వస్త్రాలకు ఆదరణ పెరుగుతోంది. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించాలంటే ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలి. నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా కనిపించేవి.

**చేనేత ఉత్పత్తులు అనేకం, ఆకర్షణీయం:**

చేనేత వస్త్రాల్లో ప్రధానమైనవిగా కాటన్, సిల్క్, ఉన్ని, ఖాదీ, పట్టు వస్త్రాలు వస్తాయి. నేతన్నకు చవకగా నూలు అందుబాటులో ఉంచడం, పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక గొడుగులు పట్టడం, వస్త్ర ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, ప్రభుత్వాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. నేతన్న హస్తకళా ఉత్పత్తుల్లో చీరలు, పంచెలు, కాటన్ దుస్తులు, బెడ్ షీట్లు, దుప్పట్లు, శాలువాలు, కండువాలు, కార్పెట్లు, డోర్ మ్యాట్స్, డ్రెస్ మెటీరియల్స్, అంగవస్త్రాలు లాంటివి అనేకం వస్తాయి. ఆత్మనిర్భర్ నినాదంలో భాగంగా “ఓకల్ ఫర్ లోకల్” ప్రచారాన్ని మన ప్రధాని చేపట్టడం హర్షదాయకం. ఒడిసా ఇక్కత్, ఆంధ్ర కళంకారి, గుజరాత్ బంధనీ, యూపీ బ్రెకేడ్స్, తెలంగాణ పోచంపల్లి వస్త్రాలకు మంచి ఆదరణ కనిపిస్తున్నది. చేనేత నూలును ఖాదీ వస్త్రాలుగా, మిల్లులో ఒడికిన నూలును హాండ్లూమ్ ఫ్యాబ్రిక్‌గా ఉత్పత్తి చేయడం కనిపిస్తున్నది.మన మూలాలను వెతుక్కుంటూ, సదాచారాలను పాటిస్తూ, ఆరోగ్యకర చేనేత వస్త్రాలను ధరిస్తూ, నేతన్నకు బాసటగా నిలుస్తూ, అందాన్ని ఇనుమడింపజేస్తున్న నేతన్న వస్త్రాలను ధరిస్తూ , నేతన్న తయారు చేసిన త్రివర్ణ పతాకానికి వందనం చేస్తూ, చేనేత హస్తకళలను కాపాడుతున్న నేతన్నలకు వందనం చేద్దాం, వారి కుటుంబాలకు ఆనందాలను బహుకరిద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి...

**ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**



**అనంతపురం :** జిల్లాలో గ్రామ మరియు వార్డు సచివాలయాల అంశాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ సెక్టార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డి ఎల్ డి ఓ లు, మరియు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవో ఆర్డీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లాలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయలకు సంబంధించినఅంశాలలో ఎలాంటిఅలసత్వం ప్రదర్శించకుండాపారదర్శకంగాప్రాధాన్యత కల్పించి పెండింగ్ లేకుండా వాటిని వెంటనేపూర్తిచేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఆయా సచివాలయాల్లో దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఈఅంశాలపై పురోగతిని సాధించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో సరిగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరికను జారీ చేశారు. అలాగే నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి ఆయా ఎంపీడీవోలకు డిప్యూటీ ఎంపీడీవోలకు మెమోలు జారీచేయాలనిఆదేశించారు ఇలాంటి ఫీడ్బ్యాక్ ఉన్న మండలాల పై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని లక్ష్యసాధనకుకృషిచేయాలనిసూచించారు. ముఖ్యంగా తల్లికి వందనం, ఈకేవైసీ సంబంధించి మదర్ మరియు చైల్డ్ ఈ కేవైసీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, తల్లికి వందనం గ్రీవెన్స్ పెండింగ్ లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు మనమిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్ పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ ను కూడా వేగంగా చేపట్టాలని, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా 100% నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ ద్వారా గృహప్రవేశాల ప్రక్రియతో పాటు స్వమిత్ర గ్రామసభల నిర్వహణ తదితర వాటి అమలులో పెండింగ్ ఉన్న మండలాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లనుఅన్నిచోట్లపనిచేస్తున్నాయా లేదా గుర్తించేవిధంగాఅని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని షెడ్లు లేని గ్రామాల్లో వాటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. ప్రభుత్వం అయ్యే ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేవలు గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించే అంశంలో నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటి చెత్తసేకరణలో పలుమండలాల్లో చాలా వరకు ఎక్కువగా నెగటివ్ రావడం జరిగిందని భవిష్యత్తులో అలాంటివి జరగకుండా చర్యలుతీసుకోవాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమస్య సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ జడ్పీ సీఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్, జి ఎస్ డబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ పాల్గొన్నారు.

# దుర్గం గ్రామం లో ప్రపంచ తల్లి పాల వార్షికోత్సవాలు హాజరైన సర్పంచ్ సా కే రామాంజనేయులు

**అనంతపురం :** నార్పల మండలం దుర్గం గ్రామం అంగన్వాడి కేంద్రం నందు సిడిపిఓ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవం కార్యక్రమానికి సర్పంచ్ సాకే రామాంజనేయులు హాజరై ఈ సందర్భంగా సాకే రామాంజనేయులు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని 21 సంవత్సరం నిండిన ఆడపిల్లలకు 23 సంవత్సరాల నిండిన మగ పిల్లలకు పెళ్లిళ్లు చేయడం మంచిది అంత వయసులోపు పిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీతే నేరము అంతేకాకుండా అవగాహన లేని పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన చిన్న వయసులోనే పిల్లలను కనడం ద్వారా అనారోగ్యం పాలు అవుతారు మాతా శిశు మరణాలు ఎక్కువగా జరుగుతాయి కుటుంబాలపై అవగాహన లేకపోవడం వలన వివాదాలు తలెత్తి మానసిక వత్తిడికి లోనై ఒకరికొకరు విడిపోయే వరకు వస్తారు కావున బాల్యంలో పెళ్లిళ్లు చేయకూడదు అని తెలిపారు అదేవిధంగా పిల్లలకు మంచి ఆహారాన్ని అందించాలి బయట దొరికే ఫాస్ట్ ఫుడ్స్ పెట్టకూడదు ఇంట్లో వండిన ఆకుకూరలు కాయగూరలతో చేసిన మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని పెట్టడం ద్వారా పిల్లలు మెదడు అభివృద్ధి చెందడంతోపాటు ఆరోగ్యంగా కూడా ఉంటారు అలాగే పిల్లలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అదేవిధంగా అంగనవాడి సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారామైన పాలు గుడ్లు లాంటివి ఎవరికైతే ఇచ్చి ఉన్నారు వారే తినాలి తినడం ద్వారా వారికి అందులో పోషకాలు ఉపయోగపడతాయి అని తెలిపారు సూపర్వైజర్ మధుమాలిని మాట్లాడుతూ బాలింతలను గర్భవతులను ఉద్దేశించి తల్లిపాలు ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలను సాధించాలి ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి పోషకాలు ఉంటాయి కనుక తప్పకుండా తాపించాలి తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి డబ్బా పాలను త్రాపకూడదు పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు తల్లిపాలనే త్రాపాలి ఏడు నెలల నుండి పాలతోపాటు అదనపు ఆహారాన్ని ఇవ్వవచ్చు అని తెలిపారు అదేవిధంగా గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు చేయడం జరిగినది 6 నెలల నిండిన బిడ్డలకు అన్నప్రాసన చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో సర్పంచ్ సాకే రామాంజనేయులు బొందలవాడ సూపర్వైజర్ మధుమాలిని టీచర్ బాలమ్మ హెల్పర్ పెద్దక్క. కవిత క్రీస్తు కుమారి సాలమ్మ గౌరమ్మ. గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు







# ప్రజలకు అతి చేరువగా వాట్సప్ గవర్నెన్స్

**మాసులు చంద్రమోహన్**
**రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి**



**సింగనమల :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమం ‘వాట్సప్ గవర్నెన్స్’. అని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, వినతులను సులభంగా అధికారులకు చేరవేయవచ్చు మరియు వివిధ ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఈ నేపథ్యంలో,వాట్సాప్ గవర్నెన్స్ యొక్క ప్రాముఖ్యతను”కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య ఆశయాలకు కట్టుబడి, పాలనను ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ ఇంటి నుంచే 161 రకాల పౌర సేవలను పొందవచ్చు. ఇది పారదర్శక, సమర్థవంతమైన పాలనకు ఒక మైలురాయి,” అని అన్నారు.

‘మన మిత్ర’ పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గురించి అధికారులు ప్రజలకు మంచి అవగాహన కల్పించాలని. ఈ సందర్భంగా, వాట్సాప్ గవర్నెన్స్ కోసం కేటాయించిన అధికారిక నంబర్ 9552300009 ద్వారా ప్రజలు ఈ సేవలు పొందవచ్చని తెలియజేశారు. “ప్రజల వద్దకే పాలన” అనే నినాదంతో మన ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రజలు ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాసూలు చంద్రమోహన్ అన్నారు

# ఆసియా కప్ రేసులో గిల్, జైస్వాల్



ముంబై : యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఓపెనర్ యశస్వీ జైస్వాల్, సాయి సుదర్శన్ త్వరలో జరుగబోయే ఆసియా కప్ సెలక్షన్స్‌కు అందుబాటులో ఉండనున్నారు. సెప్టెంబర్ రెండో వారంలో దుబాయ్ వేదికగా మొదలు కాబోయే ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరుగనుంది. ఆసియా కప్ ముగిసిన వెంటనే భారత్.. స్వదేశంలో వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది.జైస్వాల్, గిల్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ ఎక్కువగా టెస్టులకే వినియోగిస్తున్నా వాళ్లు గత జూన్‌లో ముగిసిన ఐపీఎల్‌లో అదరగొట్టారు. ఇంగ్లండ్‌తో టెస్టులు ముగిసిన నేపథ్యంలో ఆసియా కప్ ప్రారంభానికి ఇంకా నెలకు పైగా సమయం ఉండటంతో ఈ త్రయం మెగా టోర్నీ ఆడేందుకు ఆసక్తిగా ఉన్నట్టు బోర్డు వర్గాల వినికిడి.

## సిరాజ్‌ను కాదని గిల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' ఎలా ఇస్తారు



అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో చివరిదైన ఓవల్ టెస్టు క్లైమాక్స్ అదిరిపోయింది. గెలుస్తామనే ధీమాతో ఉన్న ఇంగ్లండ్ అనూహ్యంగా ఐదో రోజు 56 నిమిషాల్లోనే కుప్పకూలింది. కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో భారత జట్టు చరిత్రాత్మక విజయంతో సిరీస్ సమం చేసింది. సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించిన శుభ్‌మన్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు. అయితే.. ఈ అవార్డును పేసర్ సిరాజ్‌కు ఇవ్వాల్సింగా ఇంగ్లండ్ హెడ్‌కోచ్ మెక్‌కల్లమ్ అభిప్రాయపడ్డాడట. ఈ విషయాన్ని మంగళవారం కామెంటేటర్ దినేశ్ కార్తీక్ వెల్లడించాడు.ఓవల్ టెస్టు నాలుగో రోజునే ముగిసి ఉంటే శుభ్‌మన్ గిల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలిచేవాడు. కానీ వర్షం, వెలుతురు లేమి కారణంగా ఆట ఐదో రోజుకు వెళ్లింది. ఇంగ్లండ్‌కు 35 రన్స్ అవసరం కాగా.. భారత్‌కు 4 వికెట్లు కావాలి. ఈ దశలో ఒకేఒక్కడు మ్యాచ్ ఫలితాన్ని మార్చేశాడు. నిప్పులు చెరిగే బంతులతో మూడు వికెట్లు తీసిన సిరాజ్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. అందుకే.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌కు అతడే అర్హుడని మెక్‌కల్లమ్ భావించాడని కార్తీక్ అన్నాడు. ఇదే విషయమై ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను అతడు వివరించాడిలా.ప్రతిసారి ఎంతో ఎనర్జీగా 'ఒక ఫాస్ట్ బౌలర్‌లో ఉండాల్సిన కసి, కచ్చితత్వం సిరాజ్‌లో ఉన్నాయి. అతడు బంతి అందుకున్న ప్రతిసారి ఎంతో ఎనర్జీగా కనిపించాడు. జట్టును గెలిపించేందుకు తన శక్తినంతా ధారపోసేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో సిరాజ్ మ్యాచ్‌ను మలుపు తిప్పే స్పెల్స్ వేశాడు. ఈరోజు ఓవల్‌లో కూడా అదే విధంగా మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడీ పేసర్. మొత్తంగా 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్ల వీరుడిగా అవతరించాడు. అందుకే నా దృష్టిలో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుకు గిల్ కంటే సిరాజ్ అన్ని విధాలా అర్హుడు' అని మెక్‌కల్లమ్ చెప్పాడు. ఇంగ్లండ్ కోచ్ అన్నట్టే ఈ సిరీస్‌లో నిజమైన హీరో అంటే సిరాజే.

## ఐసీసీ ర్యాంకింగ్స్ టెస్ట్ ర్యాంకింగ్స్ హైదరాబాదీ బౌలర్ సిరాజ్‌కు కెరియర్‌లో అత్యుత్తమ ర్యాంకు.



ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఓవల్‌లో జరిగిన చివరి ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ కారణంగానే టీమిండియా ఆరు పరుగుల తేడాతో గెలవగలిగింది. దాంతో భారత్ సిరీస్‌ను 2-2 సమం చేయగలిగింది. ఐదో టెస్ట్ మ్యాచ్ చివరి రోజున మ్యాచ్, సిరీస్‌ను గెలవడానికి ఇంగ్లాండ్‌కు 35 పరుగులు అవసరం కాగా.. సిరీస్‌ను సమం చేయడానికి భారత్‌కు నాలుగు వికెట్లు అవసరం. ఐదోరోజు సిరాజ్ మూడు వికెట్లు కూల్చి భారత్‌కు విజయాన్ని కట్టబెట్టాడు. సిరాజ్ 12 ర్యాంకులు మెరుగుపరుచుకొని 15వ స్థానానికి చేరుకున్నాడు. హైదరాబాదీ బౌలర్‌కు ఇదే కెరియర్‌లో అత్యుత్తమ ర్యాంకు. ఇంతకు ముందు ఈ ఏడాది జనవరిలో 16వ ర్యాంక్ వరకు చేరాడు. వర్క్ మేనేజ్‌మెంట్ నేపథ్యంలో బుమ్రాకు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో మూడు మ్యాచులు ఆడిన జస్ప్రీత్ బుమ్రా 889 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ సైతం అత్యుత్తమంగా 59వ ర్యాంక్‌కు చేరుకుడున్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌లో సెంచరీ సాధించి తిరిగి టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. యశస్వి మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 5వ స్థానానికి చేరుకు న్నాడు. టాప్-10లో ఉన్న మరో బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఒక స్థానం దిగజారి 8వ ప్లేస్‌కు చేరుకున్నాడు. గాయం కారణంగా పంత్‌కు దూరమైన విషయం తెలిసిందే. దాంతో ఓవల్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ జో రూట్ అద్భుత బ్యాటింగ్ చేయగా.. ప్రస్తుతం బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సెంచరీ హీరో హ్యారీ బ్రూక్ రెండో స్థానానికి చేరుకున్నాడు. బౌలర్లలో ఇంగ్లాండ్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్, జోష్ టంగ్ సైతం కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్స్‌కు చేరుకున్నారు. అటకిన్సన్ తొలిసారిగా టాప్ 10లోకి ప్రవేశించగా.. 14 స్థానాలుమెరుగుపడి46వస్థానానికి చేరాడ

# సూర్యకుమార్, బుమ్రా ఔట్



ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్ట్స్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్ %ూ%లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు.సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశంజట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్‌లకు కూడా చోటు లభించవచ్చు.ఆల్‌రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.

# 100 శాతం టారిఫ్‌లపై మాట మార్చిన ట్రంప్ అలాంటి శాతాలేవీ తాను చెప్పలేదని వ్యాఖ్య



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా టారిఫ్‌ల బాంబు పేలుస్తున్నారు. భారత్ సహా ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ఇందులో భాగంగానే రష్యాతో వ్యాపారం చేస్తున్న దేశాలపై భారీగా సుంకాలు విధిస్తానని హెచ్చరించిన విషయం తెలిసిందే. మాస్కోతో చమురు వాణిజ్యం చేస్తే భారత్ సహా ఆయా దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తానంటూ గత కొంతకాలంగా తీవ్రంగా హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, దీనిపై ట్రంప్ తాజాగా మాట మార్చారు. అదనపు టారిఫ్‌లపై అలాంటి శాతాలేవీ తాను చెప్పలేదని వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. అదనపు టారిఫ్‌లపై తానెప్పుడు శాతాల గురించి చెప్పలేదన్నారు. దానిపై కసరత్తు చేస్తున్నామని, ఏం జరుగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. బుధవారం రష్యాతో సమావేశం ఉందని.. అందులో ఏం జరుగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 24 గంటల్లో అదనపు సుంకాలు..రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కారు. 24 గంటల్లోగా భారత్‌పై అదనపు సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ మంగళవారం హెచ్చరించారు. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదు. ఎందుకంటే వారు (భారత్) మాతో వ్యాపారం చేస్తున్నారే కాని మేము వారితో వ్యాపారం చేయడం లేదు. అందుకే 25 శాతం సుంకాలు విధించాలని నిర్ణయించాం. అయితే రానున్న 24 గంటల్లోగా దీన్ని గణనీయంగా పెంచదలచుకున్నాను. ఎందుకంటే వారు రష్యన్ చమురు కొంటున్నారు. యుద్ధానికి ఆజ్యం పోస్తున్నారు అని మంగళవారం సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.

## వడ్డీరేట్లు యథాతథం ఆర్బీఐ కీలక ప్రకటన



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. 2025లో ఇప్పటికే వడ్డీరేట్లపై ట్రిబుల్ బొనాంజా ప్రకటించిన ఆర్బీఐ, ఈసారి మాత్రం ఆచితూచి వ్యవహరించింది. ద్రవ్య విధానంలో 'న్యూట్రల్' వైఖరి కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు 6.5శాతంగా నమోదవ్వొచ్చని పేర్కొన్నారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. సమీక్షలోఏకంగా50బేసిస్‌పాయింట్లుకోతపెట్టింది

## పసిడి ధర పరుగో పరుగు మళ్లీ పెరుగుతున్న బంగారం రేట్లు


**- హైదరాబాద్‌లో తులం రూ. 1,02,220**



**న్యూఢిల్లీ, :** దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో 99.9 స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ. 820 పుంజుకొని రూ. 1,02,220 వద్ద నిలిచింది. 99.5 స్వచ్ఛత కలిగిన 22 క్యారెట్ తులం విలువ రూ. 750 ఎగిసి రూ. 93,700 దగ్గర స్థిరపడింది. దీంతో గత నెల 23న నమోదైన ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయి దరిదాపుల్లోకి మళ్లీ గోల్డ్ ప్రైస్ వచ్చినట్లైంది. మునుపెన్నడూ లేనివిధంగా నాడు 24 క్యారెట్ తులం రూ. 1,02,330 పలికింది. 22 క్యారెట్ రూ. 93,800గా ఉన్నది. ఇదిలావుంటే ఢిల్లీలో 24 క్యారెట్ రేటు రూ. 800 ఎగబాకి రూ. 98,820గా ఉన్నట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది.వెండికి డిమాండ్ మార్కెట్‌లో బంగారంతోపాటు వెండికీ ఆదరణ కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఒక్కరోజె రూ. 2,000 పెరిగి కిలో ధర ఢిల్లీలో రూ. 1,12,000ను తాకింది. సాధారణ వినియోగదారులతోపాటు పారిశ్రామిక వర్గాల నుంచీ డిమాండ్ ఉందని, అందుకే నిన్నమొన్నటిదాకా తగ్గుతూపోయిన రేట్లు.. తిరిగి విజృంభిస్తున్నాయని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ప్రకంపనల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. ఫలితంగా ఇన్వెస్టర్లు సైతం తమ పెట్టుబడుల రక్షణార్థం.. గోల్డ్, సిల్వర్ వైపు చూస్తున్నారని నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు.గ్లోబల్ మార్కెట్‌లో.. అంతర్జాతీయ మార్కెట్‌లో పుత్తడి ధర కొంతవరకు తగ్గుముఖం పట్టింది. న్యూయార్క్ స్పాట్ మార్కెట్‌లో 20.95 డాలర్లు లేదా 0.62 శాతం పడిపోయి ఔన్స్ రేటు 3,352.61 డాలర్లకు పరిమితమైంది. అయితే వెండి ధర మాత్రం స్థిరంగా 37.39 డాలర్ల వద్దే ఉన్నది. కాగా, ట్రంప్ సుంకాల బెదిరింపులు ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువను రికార్డు స్థాయి కనిష్ఠాల్లోకి దిగజార్చుతున్నదని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇది ఇలాగే సాగితే గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకా పెరిగే వీలుందని చెప్తున్నారు. అలాగే అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల నిర్ణయం కూడా మార్కెట్‌ను ప్రభావితం చేస్తుందని అంటున్నారు.మార్కెట్‌లో స్తబ్ధత బంగారం ధరలు పడుతూలేస్తూ ఉండటంతో రిటైల్ మార్కెట్‌లో అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని వ్యాపారులు తెలియజేస్తున్నారు. శ్రావణ మాసం వచ్చినా శుభకార్యాలకు తప్పక అవసరమైతేనే కొంటున్నారని జ్యుయెల్లర్స్ వాపోతున్నారు. ధరలు ఇంకా పెరిగితే రాబోయే పండుగ సీజన్‌లో విక్రయాలు ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చన్న ఆందోళన వారిలో కనిపిస్తున్నది. ఇప్పటికే కస్టమర్లను ఆకట్టుకొనేందుకు రకరకాల ఆఫర్లను పెడుతున్నామని, అయినా స్పందన అరకొరగానే ఉంటుందని మెజారిటీ దుకాణదారులు చెప్తుండటం మార్కెట్‌లో నెలకొన్న స్తబ్ధతకు అద్దం పడుతున్నది.


## కష్టాల్లో పౌల్ట్రీ పరిశ్రమ సమస్యల్లో పెంపకందారులు

**- ఐకార్, డీపీఆర్ అధ్యయనంలో వెల్లడి**



**హైదరాబాద్, :** రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదురొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. గుడ్లు, చికెన్ ధరలలో అస్థిరత్వం ఈ రంగం ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారినట్టు డీపీఆర్ తాజా నివేదికను విడుదల చేసింది.5 లక్షలమందికి ఉపాధి.దేశీయంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి, మాంసం లభ్యతలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డీపీఆర్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఇక్కడ 5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంది. దేశంలోని కోళ్లలో రాష్ట్రంలోనే 9.39 శాతం ఉన్నాయి. రోజుకు 1,397.2 టన్నుల చికెన్ ఉత్పత్తి అవుతుండగా.. సగటున 5.04 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నట్టు తేలింది. అయితే వాణిజ్య కోళ్ల పెంపకం ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ విధానాలతో కొనసాగుతుండగా.. రాష్ట్రంలో దాణా, పోషక విలువల నాటుకోళ్ల పెంపకం అసంఘటితంగా ఉన్నట్టు వెల్లడి ఎంచింది. నిర్వహణలోనూ సంరక్షణ, మారెటింగ్ సమస్యలు ఎదురవుతున్నట్టు అధ్యయనం గుర్తించింది. రాష్ట్రంలో దాణా, పోషక విలువల పరిశీలన, పోషకాహార లోపాన్ని గుర్తించడానికి అవసరమైన ప్రయోగశాలలు సైతం అందుబాటులో లేవన్నది.నాటుకోళ్ల సంరక్షణ ..నాటు కోళ్ల ఉత్పత్తి లాభదాయకమైనప్పటికీ వాటి సంరక్షణ సమస్యగా మారింది. వీటిని పెంచే ప్రాంతాలలో కుకలు, పిల్లులు, ఇతరత్రా జంతువుల వల్ల రైతులు పెంపకానికి వెనకాడుతున్నారు. పైగా వీటి గుడ్ల నిల్వకు శీతల గిడ్డంగుల సౌకర్యం లేక పెంపకందారులు ఎప్పటికప్పుడు వాటిని విక్రయిస్తున్నారు. అలాగే మొకజొన్న, సోయా వంటి దాణా ధరలు పెరగడంతో పెంపకం భారంగా మారింది. మార్కెట్ సైతం లాభసాటిగా లేదని వాపోతున్నారు. ఈ సవాళ్లను అధిగమించి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ ఇండస్ట్రీకి తగినంత ప్రోత్సాహకాలు ఇవ్వాలని డీపీఆర్ శాస్త్రవేత్తలు రాజ్‌కుమార్, విజయ్‌కుమార్‌లు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## 'వార్ 2' హిందీ వెర్షన్‌కి సాధారణ ధరలు, తెలుగు డబ్బింగ్ వెర్షన్‌కి పెంపు టికెట్ ధరలపై అభిమానుల అసంతృప్తి







ఒకప్పుడు తెలుగు సినిమా అంటే వినోదం అనే వారు. కానీ ఇప్పుడు తెలుగు సినిమా అంటే దోచుకోవడం అని అంటారు. దీనికి కారణం తాజాగా రాబోతున్న జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

## సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌పై అందుకే స్పందించను : చిరంజీవి



సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పుడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొంగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకోచ్చాడు.

## బెట్టింగ్ యాప్ కేసు ఈడీ విచారణకు హాజరైన నటుడు విజయ్ దేవరకొండ



అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో నేడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరు కావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు


## రాజా సాబ్ సంక్రాంతికి వస్తే అఖండ 2 బరిలోకి దిగడం ఖాయమా






ప్రభాస్ నటించిన ది రాజా సాబ్ చిత్ర రిలీజ్‌పై అందరిలో అనేక సందేహాలు నెలకొన్నాయి. డిసెంబర్ 5న చిత్రం విడుదల కానుందని ముందుగా ప్రకటించగా, తాజా పరిణామాలు చూస్తుంటే రిలీజ్ తేదీ మారబోతున్న సూచనలు స్పష్టంగా ఉన్నాయి. హీరోయిన్ మాళవిక మోహనన్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో విడుదల తేదీ గురించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడం, ఆమె చేసిన పోస్ట్‌లో రిలీజ్ డేట్‌కు సంబంధించి హింట్ కూడా ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' విడుదలను జనవరి 9, 2026కి మారుస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి సమయంలో రిలీజ్ అయితే బాక్సాఫీస్ వసూళ్ల పరంగా డబుల్ బెనిఫిట్ ఉంటుందని భావిస్తున్నారట. తాజాగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. రాజా సాబ్ సంక్రాంతికి వస్తే బాగుంటుందని ప్రభాస్ అభిమానులు భావిస్తున్నారు. తెలుగు బిజినెస్ సర్కిల్ వారు కూడా జనవరి 9న విడుదల చేయాలని అంటున్నారు. హిందీ ఆడియన్స్ మాత్రం డిసెంబర్ 5నే విడుదల చేయాలంటున్నారు. ఆ సమయంలో అక్కడ పెద్ద చిత్రాలు విడుదల కావడం లేదని, ఏడాది చివర్లో రిలీజ్ చేస్తే బాగుంటుందని అంటున్నారని నిర్మాత పేర్కొన్నాడు. రాజా సాబ్ అక్టోబర్ చివరికి షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంటుందట. పాటలు మాత్రమే మిగిలాయట. సినిమా దాదాపు 4.30గంటల నిడివి రాగా, దాని ఎడిట్ చేయాల్సి ఉంది. రాజా సాబ్ 2 కూడా ఉంటుందని నిర్మాత స్పష్టం చేశారు. అయితే డిసెంబర్ 5 స్లాట్ ఖాళీ అయితే ఈ డేట్ లో బాలయ్య సెన్సేషనల్ పాన్ ఇండియా సినిమా "అఖండ 2" వస్తుందనే బజ్ కూడా చాలా రోజులు నుంచి ఉంది. సో దీనిపై కూడా అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇది వరకు పార్ట్ 1 కూడా డిసెంబర్ మొదటి వారంలోనే వచ్చి ఘన విజయం సాధించడంతో ఇప్పుడు అఖండ 2 చిత్రాన్ని కూడా డిసెంబర్‌లోనే తీసుకొస్తారనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తుంది.

## ఈ వయస్సులోను ఇంత ఫిట్‌గా,హ్యాండ్సమ్‌గా ఉండడానికి కారణం చెప్పిన నాగార్జున



టాలీవుడ్‌లో వయసుతో పని లేకుండా స్టైల్, హ్యాండ్సమ్‌తో మెరిసే హీరో ఎవరు అంటే, ఠక్కున గుర్తుకు వచ్చే పేరు కింగ్ నాగార్జున. ఆరుపదుల వయస్సు దాటిన కూడా ఇంకా యంగ్ హీరోల మాదిరిగా కనిపిస్తున్నాడు. నాగ చైతన్య, అఖిల్‌లకి నాగార్జున అన్నయ్యలా ఉంటాడే తప్ప తండ్రిగా అస్సలు కనిపించరు. నాగ్ ఎక్కడికి వెళ్లి కూడా ఆయన ఫిట్‌నెస్ సీక్రెట్ ఏంటనే ప్రశ్న ఎదురవుతూనే ఉంటుంది. ఇటీవల కూలీ సినిమా ప్రమోషన్స్ సమయంలో నాగార్జునని రజనీకాంత్ తెగ పొగిడేశారు. ఫిట్‌నెస్ సీక్రెట్ ఏంటని నేను అడిగితే వ్యాయామం చేయడమే అని నాకు చెప్పారు అని రజనీకాంత్ అన్నారు. అయితే తాజాగా కూలీ ప్రమోషన్స్ సమయంలో నాగార్జున తన ఫిట్‌నెస్ కి సంబంధించిన కొన్ని విషయాలు పంచుకున్నారు. ప్రతిరోజూ కనీసం 45 నిమిషాల నుంచి 1 గంట వరకు వ్యాయామం తప్పనిసరిగా చేస్తాను. ఏకకాలంలో ఒకే టైపు వర్కౌట్స్ కాకుండా ఓ రోజు వెయిట్ ట్రైనింగ్, మరో రోజు ట్రెడ్ మిల్ మీద రన్నింగ్, ఒక రోజు స్విమ్మింగ్, మరో రోజు వాకింగ్ ఇలా భిన్న రకాల వర్కౌట్స్ చేస్తూ శరీరానికి కొత్త ఉత్సాహం అందిస్తాను. వ్యాయామ సమయంలో ఫోన్ చూడను, మధ్యలో బ్రేక్స్ తీసుకోను. రోజులో 12 గంటల పాటు మాత్రమే ఆహారం తీసుకుంటాను, మిగతా 12 గంటలు ఉపవాసం ఉంటాను. ఉదయం పూట డైట్ ఏంటంటే.. కిమ్చి, ఉడికించిన క్యాబేజీ, బ్రొకోలి, కొద్దిగా కూరగాయ ముక్కలు, గోరువెచ్చిన నీరు, కాఫీ. మధ్యాహ్నం భోజనంలో పప్పు, కూర, పచ్చడి, నాన్‌వెజ్‌తో సంపూర్ణ భోజనం చేస్తాను. రాత్రి డిన్నర్ సాయంత్రం 7 %-% 7.30 మధ్యలో పూర్తి చేస్తాను..అందులో సలాడ్స్, చికెన్ లేదా ఫిష్ ఉంటాయి. స్వీట్స్ అంటే ఇష్టం. కానీ అధికంగా తినను. ఒక్కోసారి స్వీట్ తింటే, మరుసటి రోజు హెవీ వర్కవుట్ చేస్తాను.. లేట్ నైట్ షూటింగ్‌లు లేకపోతే ప్రతిరోజూ ఒకే టైంకి పడుకుంటాను. సెలబ్రిటీల జీవితంలో ఒత్తిడులు తప్పవు. కానీ అవసరం లేని విషయాల గురించి ఆలోచించొద్దు అని నా తండ్రి ఇచ్చిన క్యాబేజీ, బ్రొకోలి, కొద్దిగా కూరగాయసలహాని పాటిస్తుంటాను అని నాగార్జున స్పష్టం చేశారు. అయితే ఈ ఫిట్‌నెస్ సీక్రెట్స్ అనుసరించడం చాలా వరకూ సాధ్యమే. కాని ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చి, డిసిప్లిన్‌గా ఉంటేనే ఫలితం వస్తుంది. అందుకే ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే సరైన డైట్, వ్యాయామం, నిద్ర ఈ మూడు మీ జీవితంలో భాగం చేయండి!

## ఇండస్ట్రీకి హీరోయిన్ దొరికేసిందిరోయ్





గతంతో పోల్చుకుంటే ఇప్పుడు హీరోయిన్ అవకాశాలు అందుకోవడం కొంత సులభం అయ్యిందనే చెప్పాలి. సోషల్ మీడియా పుణ్యమా అని చాలా మంది హీరోయిన్స్ పరిచయం అవుతున్నారు. ముఖ్యంగా తెలుగు అమ్మాయిలకు సినిమాల్లో అవకాశాలు పెరిగాయి. ఇన్ స్టా గ్రామ్ వీడియోలు, యూట్యూబ్ లో షార్ట్ ఫిలిమ్స్ ద్వారా క్రేజ్ సొంతం చేసుకొని ఆతర్వాత హీరోయిన్స్ గా వచ్చిన వారు చాలా మంది ఉన్నారు. ఇప్పటికే దీపికా పిల్లి, వైష్ణవి చైతన్య, చాందిని చౌదరి ఇలా చాలా మంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియా నుంచి హీరోయిన్స్ గా మారిన వారే.. ఈ లిస్ట్ లోకి ఇప్పుడు మరో ముద్దుగుమ్మ వస్తుందంటున్నారు నెటిజన్స్. ఆమె ఖచితంగా హీరోయిన్ అవుతుంది అంటూ బల్లగుద్ది చెప్తున్నారు. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. పికిల్స్ పాప రమ్య మోక్ష.. ఇప్పుడు సినిమాలు మానేసిఆలేఖ చిట్టి పికిల్స్.. రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయ్యింది ఈ పేరు. పచ్చళ్ళ వ్యాపారం మొదలు పెట్టిన ముగ్గురు అక్కా చెల్లెళ్ల గురించి తెలియని వారు ఉండరు. సోషల్ మీడియా ద్వారా తమ పికెల్స్ ను పాపులర్ చేసుకున్నారు ఈ ముగ్గురు. అయితే పికిల్స్ రేటు గురించి ఓ నెటిజన్ అడగడం.. తన్ని ఇష్టమొచ్చినట్టు తిట్టడంతో సోషల్ మీడియాలో ఒక్కసారిగా వీరి పై నెటిజన్స్ విరుచుకుపడ్డారు. దాంతో బిజినెస్ మూసేయాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. ఆతర్వాత మళ్లీ మొదలుపెట్టారు.. ఇదిలా ఉంటే వీరిలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మాత్రం రమ్య గురించే..రమ్య మోక్ష.. ఈ చిన్నది తన అందంతో కుర్రకారును కవ్విస్తుంది. సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చేసే రీల్స్ కు మంచి క్రేజ్ ఉంది. ఇటీవలే ఓ సినిమాలో నటించింది రమ్య మోక్ష.. అశ్విన్ బాబు హీరోగా నటిస్తున్న వచ్చిన వారు గౌతమ్ అనే సినిమాలో నటించింది. అంతకు ముందుకూడా కొన్ని సినిమాల్లో నటించింది ఈ బ్యూటీ. ఇదిలా ఉంటే రమ్య త్వరలోనే బిగ్ బాస్ లోకి అడుగుపెడుతుందని టాక్ వినిపిస్తుంది. ఇప్పటికే ఈ అమ్మడి పేరు ఖరారైందని అంటున్నారు. ఇదిలా ఉంటే రమ్య సోషల్ మీడియాలో గ్లామర్ డోస్ పెంచేసింది. ఈ చిన్నది షేర్ చేసే వర్కౌట్ వీడియోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి. పక్క హీరోయిన్ మెటిరీయల్, ఈ బ్యూటీ హీరోయిన్ అవ్వడం గ్యారెంటీ అంటున్నారు నెటిజన్స్. ఇండస్ట్రీకి హీరోయిన్ దొరికేసిందిరోయ్ అంటున్నారు కుర్రాళ్ళు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com